News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :293 | ఖమ్మం | గురువారం డిసెంబర్ 4, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ప్రపంచానికి మా విజన్ చూపుతాం

- గ్లోబల్ సమిట్‌లో రాష్ట్ర భవిష్యత్తుకు మరిన్ని ప్రణాళికలు
- వచ్చే పదేళ్లలో 20 లక్షల ఇళ్లు నిర్మిస్తాం
- హుస్నాబాద్ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ప్రయాణికులే కాదు.. యజమానులు

మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించడమే కాదు. వెయ్యి బస్సులకు యజమానులయ్యారు. ఉచిత ప్రయాణాలకు రూ.8 వేల కోట్లు ఖర్చు పెట్టాం. అతివలకు సోలార్ విద్యుత్తు యూనిట్లు ఇచ్చాం. రేషన్ కార్డు కోసం నిలబడే పరిస్థితి నుంచి.. అమ్మ ఇంటి నుంచి అత్తవారింటికెళ్లిన ఆడబిడ్డ పేరుతోనూ మేము రేషన్ కార్డునిచ్చాం. రూ.22,500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించబోతున్నాం. రాబోయే పదేళ్లలో 20 లక్షల ఇళ్లు నిర్మించి చూపిస్తాం. సీఎం రేవంత్

వివరాలు 2లో..



## రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలి

- హిందూ దేవుళ్లను అవమానించడమే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుందని విమర్శ
- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను గాయపరిచేలా ఉన్నాయని వ్యాఖ్య
- హిందుగాళ్లు, బొందుగాళ్లు అంటే ప్రజలు ఏ రకమైన తీర్పు ఇచ్చారో గుర్తుంచుకోండని హితవు



కాంగ్రెస్ పార్టీ హిందువులను, హిందూ దేవుళ్లను అవమానించడమే ధ్యేయంగా పెట్టుకున్నట్లు ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ దేవుళ్లను అవమానించేలా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలు గాయపరిచేలా ఉన్నాయని అన్నారు. గతంలో కేసీఆర్ హిందుగాళ్లు, బొందుగాళ్లు అంటే ప్రజలు ఏ రకమైన తీర్పు ఇచ్చారో గుర్తు చేసుకోవాలని అన్నారు. తెలంగాణలో రైతులకు ఒక న్యాయం, పారిశ్రామికవేత్తలకు మరొక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కాదని పారిశ్రామికవేత్తలకే ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. హిల్ట్ పాలసీని హడావుడిగా

వివరాలు 2లో..

# తెలంగాణ మోడల్‌కు సహకరించండి

ప్రధాని మోదీతో రేవంత్, భట్టి భేటీ... గ్లోబల్ సమిట్‌కు ఆహ్వానం

మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీని కూడా సదస్సుకు ఆహ్వానిస్తున్న సర్కార్


- ప్రధానమంత్రి మోదీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వినతి
- తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమిట్‌కు ఆహ్వానం
- విచ్చేయాల్సిందిగా సోనియా, రాహుల్, ప్రియాంకాగాంధీలకు పిలుపు
- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తోనూ భేటీ అయిన తెలంగాణ బృందం





"మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ అన్ని విధాలుగా సహకరించారు. దానివల్లే మీరు గుజరాత్ మోడల్ సృష్టించి దేశానికి ఒక నమూనా చూపగలిగారు. ఇప్పుడు అదే తరహాలో ప్రధానమంత్రిగా మీరు నాకు చేయూతనందిస్తే తెలంగాణ మోడల్ సృష్టించి దేశానికి మరో నమూనానందిస్తా" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తిచేశారు. బుధవారం ఉదయం ఇక్కడి పార్లమెంటు భవనంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి ప్రధానితో భేటీ అయ్యారు. ఈనెల 8, 9 తేదీల్లో

వివరాలు 2లో..



## బస్తర్ అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్


- దద్దరిల్లిన ఛత్తీస్‌గఢ్ అడవులు
- 12 మంది మావోయిస్టుల మృతదేహాలు స్వాధీనం
- కాల్పుల్లో ముగ్గురు డీఆర్‌జీ జవాన్లు మృతి

ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ డివిజన్‌లో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురుకాల్పులు జరిగాయి. బీజాపూర్-దంతేవాడ అంతర్ జిల్లా సరిహద్దుల్లో జరిగిన ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఈ ఆపరేషన్‌లో ముగ్గురు డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ) సిబ్బంది కూడా ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. పశ్చిమ బస్తర్ డివిజన్ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలపై సమాచారం అందడంతో

వివరాలు 2లో..

## రూపాయి పతనంపై ఆందోళన లేదు, ఎందుకంటే

సీఈఏ అనంత నాగేశ్వరన్ కీలక వ్యాఖ్యలు



- తొలిసారి 90 మార్కును దాటిన రూపాయి విలువ
- ప్రభుత్వం ఆందోళన చెందడం లేదని వ్యాఖ్య
- వచ్చే సంవత్సరం పరిస్థితి మెరుగవుతుందని ఆశాభావం

భారత కరెన్సీ రూపాయి కొద్దికాలంగా తీవ్రంగా పతనమవుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ ముఖ్య ఆర్థిక సలహాదారు (సీఈఏ) వి. అనంత నాగేశ్వరన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వచ్చే ఏడాది పరిస్థితి మెరుగుపడుతుందని ఆయన అన్నారు. డాలర్ మారకంతో రూపాయి విలువ తొలిసారిగా 90 మార్కును దాటి కనిష్ఠ స్థాయికి చేరిన విషయం తెలిసిందే.రూపాయి విలువ 90 రూపాయల మార్కును దాటినప్పటికీ ప్రభుత్వం ఆందోళన చెందడం

వివరాలు 2లో..

## పంచాయతీ ఎన్నికల తర్వాత భూధార్ కార్డుల పంపిణీ

- భూములు, సర్వే, రిజిస్ట్రేషన్ల శాఖల సమాచారంతో ఒకే పోర్టల్
- ధరణి లెక్కల వివరాలు బయట పెడతాం
- 'రెండేళ్ల పాలన'పై విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి

గ్రామపంచాయతీ ఎన్నికల తర్వాత భూధార్ కార్డుల పంపిణీ ప్రక్రియను ప్రారంభిస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను ఓ విదేశీ సంస్థకు అప్పగించిందని.. తమ ప్రభుత్వం ఈ పోర్టల్‌ను పూర్తిస్థాయిలో తొలగించనున్నట్లు వెల్లడించారు. దాని స్థానంలో కేంద్రప్రభుత్వానికి చెందిన ఎన్ఐసీ సంస్థ ద్వారా మూడు శాఖలకు సంబంధించిన పోర్టల్‌ను అభివృద్ధి

వివరాలు 2లో..



## రేవంత్ దిష్టిబొమ్మ దహనం

- హిందూ దేవుళ్ల పై సీఎం చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేపీ ఆందోళన
- గాంధీభవన్ వైపు దూసుకెళ్లిన పార్టీ శ్రేణులు
- పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర తోపులాట
- పలువురికి తీవ్ర గాయాలు..
- నాంపల్లిలో హైటెన్షన్

వివరాలు 2లో..

హైదరాబాద్: నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. హిందూ దేవుళ్లపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేపీ మహిళా మోర్చా, యువ మోర్చా కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ముఖ్యమంత్రి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్చేశారు. అయితే బీజేపీ శ్రేణులు ఒక్క సారిగా గాంధీ భవన్ వైపు దూసుకెళ్లారు.



# ప్రపంచానికి మా విజన్ చూపుతాం

రాష్ట్ర భవిష్యత్తుకు అవసరమైన ప్రణాళికలు రచించుకోవడానికి గ్లోబల్ సమిట్‌ను నిర్వహిస్తున్నామని.. ప్రగతికి సంబంధించిన విజన్ డాక్యుమెంట్‌ను ప్రపంచానికి చూపించబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మహిళల ప్రగతి, రైతులకు మేలు, యువత భవిష్యత్తు కోసం రాష్ట్రాన్ని అభివృద్ధి వైపునకు నడిపిస్తున్నామన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో బుధవారం నిర్వహించిన 'ప్రజాపాలన–ప్రజా విజయోత్సవ సభ'కు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. దిల్లీ పర్యటన ముగించుకుని సాయంత్రం 5.30 గంటలకు హుస్నాబాద్‌కు చేరుకున్న సీఎం రూ.262.68 కోట్ల వ్యయంతో నిర్మించనున్న పలు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. "హుస్నాబాద్ గడ్డకు ప్రత్యేకత ఉంది. ఆనాడు గడీలు, పెత్తందారుల ఆధిపత్యమున్న రోజుల్లో ఇదే ప్రాంతానికి చెందిన సర్దార్ సర్వాయ్ పాపన్న బహుజనులతో దండుకట్టి పోరాటానికి పునాదులు వేశారు. 60 ఏళ్ల ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్ష నెరవేరడానికి ఇది కూడా దోహదపడింది. 2004లో కరీంనగర్‌లో తెలంగాణ ప్రజలకిచ్చిన మాటను సోనియాగాంధీ నిజం చేశారు. మీ ఆశీర్వాదంతోనే రెండేళ్ల ప్రజాపాలన పండగలో భాగంగా మీ ముందు నిలబడ్డా. కచ్చితంగా ఈ ప్రాంతాన్ని అన్నిరంగాల్లో ఆదర్శంగా నిలుపుతా. దిల్లీకి వెళ్లి గ్లోబల్ సమిట్‌కు హాజరు కావాలని సోనియాగాంధీని కోరి ఆశీర్వాదం తీసుకుని నేరుగా ఇక్కడికి వచ్చా. రాహుల్‌గాంధీ, ఖర్గే, ప్రియాంకాగాంధీలతో పాటు ప్రధాని మోదీ, ఇతర కేంద్ర మంత్రులకు రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలు, భవిష్యత్తు వ్యూహాలను వివరించా. 8, 9వ తేదీలలో నిర్వహించే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌కు రావాలని ఆహ్వానించా.

**డిసెంబరు 3ను మరువను**

డిసెంబరు 3వ తేదీని మరువను. మలి దశ ఉద్యమాన్ని తన ప్రాణత్యాగంతో పతాక స్థాయికి తీసుకెళ్లిన గొప్ప అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతి ఇదే రోజు. ఆయన ఆశయాన్ని నెరవేర్చడానికి మా ప్రభుత్వ పాలన తొలి ఏడాదిలో 60 వేల ఉద్యోగాలిచ్చింది. మరో 40 వేల కొలువుల భర్తీకి ప్రణాళికలు రచిస్తున్నాం.. సరిగ్గా రెండేళ్ల కిందట ఇదే డిసెంబరు 3న తెలంగాణ ప్రజలు మార్పు కోసం మా ప్రభుత్వానికి పట్టం కట్టారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాం. ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల్లోని లక్షల ఎకరాలకు నీరందించే ఎస్సారెస్పీ ప్రాజెక్టును నెహ్రూ హయాంలో మొదలు పెడితే కాలక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసింది. నాగార్జునసాగర్, శ్రీశైలం, జూరాల ప్రాజెక్టులన్నీ మా ప్రభుత్వాల హయాంలోనివే. ఈ రోజు వరిని అత్యధికంగా పండిస్తున్న రాష్ట్రాల్లో మనదే మొదటి స్థానం.

**వీలైనంత వరకు ఏకగ్రీవం చేసుకోండి**

మందు పోశాడని సర్కారుతో కలిసిరాని వాళ్లను సర్పంచులు, వార్డు సభ్యులుగా ఎన్నుకుంటే గ్రామాలు దెబ్బతింటాయి. సమస్యల్ని పరిష్కరించే వాళ్లను ఎన్నుకోండి. వీలైనంత వరకు ఏకగ్రీవం చేసుకోండి. రాజకీయాలతో కిరికిరి చేసేటోళ్లు వస్తే అయిదేళ్లు మీరు గోస పడతారు. గ్రామాలకు నిధులిచ్చే బాధ్యత మాది. గ్రామాల్లో వెలుగులు నింపే ఎన్నికలివి" అని సీఎం అన్నారు. ఈ సందర్భంగా కొన్ని సామెతలను ఉటంకిస్తూ మాట్లాడారు. పంచాయతీ ఎన్నికల్లో మంచివాళ్లను గెలిపించాలని కోరారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. 'విధ్వంస పాలన నుంచి వికాసం దిశగా రాష్ట్రాన్ని సీఎం తీసుకెళుతున్నారు. ఆయిల్‌పామ్ సాగుతో రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుంది. ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని ఉత్తర తెలంగాణలో ఏర్పాటు చేసి రైతుల మోమున చిరునవ్వు పూయిస్తున్నాం"అన్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. "రూ.14 వేల కోట్ల వ్యయంతో సన్న బియ్యాన్ని పేదలకు ఇస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ కుటుంబం ఆస్తులను పెంచుకుంది"అని విమర్శించారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. "ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ యువత భవితకు బంగారు బాటలు వేస్తున్నాం. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలి" అని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. "రెండేళ్ల కిందట ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన ప్రతి మాటను నెరవేరుస్తుంది. ఇదే మైదానంలో ప్రియాంకాగాంధీ హామీ ఇచ్చిన విధంగా అభివృద్ధి ఫలాలు అందించి చూపిస్తున్నాం. పామాయిల్‌కి బ్రాండ్ అంబాసిడర్‌గా తుమ్మల నాగేశ్వరరావు మారుతున్నారు'అని కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు అందించాలని ఈ సందర్భంగా సీఎంను పొన్నం కోరారు. సభలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, డాక్టర్ సంజయ్, విజయరమణారావు, మక్కాన్‌సింగ్, కవ్వంపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు వేదిక పక్కన ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం పరిశీలించారు.

**అంతటా అభివృద్ధి..**

గత ప్రభుత్వంలో గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్ల నియోజకవర్గాల్లోనే నిధులు పారాయి. రంగనాయక, కొండపోచమ్మ, మల్లన్నసాగర్‌లు పూర్తయ్యాయి. మరి హుస్నాబాద్ నియోజకవర్గంలోని గండిపల్లి, గౌరవెల్లి ప్రాజెక్టులు ఎందుకు పూర్తి చేయలేదు. హుస్నాబాద్ సెంటిమెంట్ అంటూ ఇక్కడి నుంచి ప్రచారం ప్రారంభించిన కేసీఆర్ ఇక్కడి అభివృద్ధిని పట్టించుకోలేదు. రెండు ప్రాజెక్టులకు ఎన్ని నిధులైనా ఇచ్చి పూర్తి చేసే బాధ్యత మా ప్రభుత్వానిది. స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ కోరిన విధంగా అభివృద్ధి ఫలాలు అందిస్తాం. మంత్రి శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో గ్లోబల్ సమిట్ ద్వారా తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌ను ప్రపంచానికి చూపించబోతున్నాం. ఏటీసీల ఏర్పాటుతో ఐటీఐల రూపురేఖలు మారుస్తూ విద్యార్థులకు నెలకు రూ.2 వేల ఉపకార వేతనాన్ని అందిస్తున్నాం.

# తెలంగాణ మోడల్‌కు సహకరించండి

- మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించబోయే తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమిట్‌కు రావాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆహ్వానపత్రికను అందించారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన వికసిత్‌భారత్ 2047 లక్ష్యానికి అనుగుణంగా తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ సమిట్‌ను ఏర్పాటుచేస్తున్నట్లు వివరించి రాష్ట్రానికి సహకారాన్ని అర్థించారు.

ముఖ్యంగా చెన్నై–బెంగళూరు–హైదరాబాద్ మధ్య బుల్లెట్ రైలు, హైదరాబాద్ మెట్రో రెండో దశ, రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణానికి అవసరమైన అనుమతులు, రేడియల్ రోడ్ల నిర్మాణం గురించి ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. "హైదరాబాద్ మెట్రోరైలు ప్రాజెక్టును 162.5 కిలోమీటర్ల పొడవున విస్తరించే ప్రతిపాదనను ఇప్పటికే కేంద్రానికి సమర్పించాం. రూ.43,848 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో నిర్మించేందుకు అనుమతివ్వాలి. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ ఉత్తరభాగానికి క్యాబినెట్ ఆమోదంతోపాటు, ఆర్థిక అనుమతులు ఇవ్వాలి. దక్షిణ భాగం నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలి. ఈ రింగ్‌రోడ్ వెంట ప్రతిపాదించిన రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా చేపట్టాలి. హైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా బందర్‌పోర్టు వరకు 12 వరుసల గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, హైదరాబాద్ నుంచి బెంగళూరుకు హైస్పీడ్ కారిడార్‌ను అభివృద్ధి చేసేందుకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం చేపట్టాలి. హైదరాబాద్ నుంచి శ్రీశైలం క్షేత్రానికి నిరంతరాయంగా రవాణా సదుపాయం ఉండేలా టైగర్ రిజర్వ్ మీదుగా మన్ననూర్ నుంచి శ్రీశైలం వరకు నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ఆమోదం తెలపాలి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధానికి సమర్పించిన వినతిపత్రంలో కోరారు.

కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, మనోహర్‌లాల్‌ఖట్టర్, అశ్వినీవైష్ణవ్‌లను కూడా సీఎం కలిసి సమిట్‌కు ఆహ్వానించారు. మరో మంత్రి నిర్మలాసీతారామన్‌ను కలిసి ఆహ్వానించడానికి ప్రయత్నించినా ఆమెకు సమయం లేకపోవడంవల్ల కుదరలేదు. భట్టి, పలువురు ఎంపీలు వెళ్లి మంత్రి పీయూష్‌గోయల్‌ను కలిసి సమిట్‌కు ఆహ్వానించారు. పార్లమెంటు భవనంలో రాహుల్, ప్రియాంకాగాంధీలను కలిసి ఆహ్వాన పత్రికలు అందజేశారు. 10–జన్‌పథ్‌కు వెళ్లి సోనియాగాంధీని ఆహ్వానించారు. మంగళవారం రాత్రి దిల్లీకొచ్చిన వెంటనే ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేని కలిసిన రేవంత్‌రెడ్డి బుధవారం ఉదయం మరోసారి ఆయనతో భేటీ అయ్యారు. ఈనెల 8, 9 తేదీల్లో పార్లమెంటులో వందేమాతరం, ఎస్ఐఆర్‌లపై చర్చలు ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేతలెవ్వరూ ఈ సమిట్‌కు రాకపోవచ్చని తెలిసింది.

**డిపాజిట్లు పోయాయన్న బాధతోనే దేవుళ్లపై భాజపా వివాదం**

కొత్తగా నియమితులైన డీసీసీ అధ్యక్షులకు దిశానిర్దేశం చేసే కార్యక్రమంలో తాను దేవుళ్ల గురించి చేసిన వ్యాఖ్యలను భాజపా నాయకులు వివాదాస్పదం చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో డిపాజిట్ కోల్పోయి కళ్లు బైర్లు కమ్మిన భాజపా నాయకులకు ఏం చేయాలో పాలుపోక ఈ అంశాన్ని వివాదంగా మార్చి పబ్బంగడుపుకొనే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. "నేనేమీ దేవుళ్ల గురించి వివాదంగా మాట్లాడలేదు. హిందువులకు 3 కోట్లమంది దేవుళ్లున్నారు... అందులో ఒక్కో దేవుడిది ఒక్కో తీరు ఉంటుంది. దేవతలందరికీ ఒక్కరి నాయకత్వమే ఉండదు. కాంగ్రెస్ కూడా అంతే. ఈ పార్టీ ఏ ఒక్క నాయకత్వంలోనో కాకుండా బహుముఖ నాయకత్వంలో నడుస్తుంది. కాంగ్రెస్ కూడా హిందూ సమాజం లాంటిదే. అందువల్ల డీసీసీ అధ్యక్షులు అందర్నీ కలుపుకొని పార్టీని నడపాలని చెప్పాను. ఇందులో నేను దేవుళ్లను కించపరిచిందెక్కడ" అని ప్రశ్నించారు. భాజపా నాయకులు చేసిన వివాదం కారణంగా తన పేరు ఉత్తరభారతం అంతా తెలిసి వచ్చిందని, దానికి సంతోషిస్తున్నానని పేర్కొన్నారు.

**మెస్సీ పక్కన ఫొటో తీసుకోవాలంటే రూ.50 లక్షలు చెల్లించాలి**

పార్లమెంటులో జాతీయ ప్రసార మాధ్యమాలకు చెందిన మీడియా ప్రతినిధులు తారసపడి మీరు అధికారంలోకి వచ్చి ఎన్నేళ్లయింది? కర్ణాటకలో మాదిరి మీకు ఇబ్బందులు లేవనుకుంట.. అని ముఖ్యమంత్రితో అన్నారు. అందుకు రేవంత్‌రెడ్డి స్పందిస్తూ తాను అధికారంలోకి వచ్చి రెండేళ్లయిందని చెబుతూ
రెండు వేళ్లు చూపారు. ఈ రెండు వేళ్లు ఇలా చూపడం అంటే రెండు టర్మ్‌లు అని కూడా అర్థమని, తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని పేర్కొన్నారు. కాంగ్రెస్ రాష్ట్రంలో రెండు టర్మ్‌లు అధికారంలో ఉంటుందని తాను ఇదివరకే చెప్పానని, ఇప్పుడు పునరుద్ఘాటిస్తున్నానని తెలిపారు. అంతర్జాతీయ ఫుట్‌బాల్ ఆటగాడు మెస్సీతో ఫొటో తీసుకొనే అవకాశం తమకు కల్పించాలని విలేకర్లు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ 'ఆయన పక్కన 30 సెకన్లు నిలబడి ఫొటో తీసుకోవాలంటే రూ.50 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది' అని బదులిచ్చారు. ఫొటోకే అంత వసూలుచేస్తున్నప్పుడు ఆయన్ను రాష్ట్రానికి రప్పించడానికి తెలంగాణ ప్రభుత్వం ఇంకెంత ఖర్చు పెడుతోందని అడిగినప్పుడు... తాము ప్రభుత్వపరంగా ఏమీ ఖర్చు చేయడంలేదని, దానికి ప్రత్యేక స్పాన్సర్లు ఉన్నారని వివరించారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట ఎంపీలు మల్లురవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, కడియం కావ్య, గడ్డం వంశీ, అనిల్‌కుమార్‌యాదవ్, సురేశ్‌షెట్కార్, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి తదితరులున్నారు.

## రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలి

- మొదటి పేజీ తరువాయి

తీసుకు వచ్చారని మండిపడ్డారు. హైదరాబాద్ నగరంలో ఇప్పటికే అనేక మౌలిక సమస్యలు ఉన్నాయని, ఇప్పుడు హిల్ట్ పేరుతో నగరంలో 9 వేల ఎకరాల్లో మల్టీపర్పస్ కమర్షియల్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తే జరగబోయే పరిణామాలను ముఖ్యమంత్రి అంచనా వేశారా అని నిలదీశారు. హైదరాబాద్ నగరాన్ని మరో బెంగళూరుగా మార్చాలని చూస్తున్నారా అని ప్రశ్నించారు. బెంగళూరులో ట్రాఫిక్ సమస్య కారణంగా పెట్టుబడులు వెనక్కి వెళ్లాయని గుర్తు చేశారు. ఇప్పుడు హైదరాబాద్‌ను కూడా అదే స్థితికి తీసుకురావాలనుకుంటున్నారా అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో తాను ఏకైక మేధావినని గతంలో కేసీఆర్ నిర్ణయాలు తీసుకున్నారని, ఇప్పుడు మరొక మేధావి రేవంత్ రెడ్డి వచ్చారని విమర్శించారు.

## బస్తర్ అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్

- మొదటి పేజీ తరువాయి

భద్రతా బలగాలు కూంబింగ్ ప్రారంభించాయి. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నా యి. ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. ముగ్గురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరణించిన జవాన్లను హెడ్ కానిస్టేబుల్ మోను వాడారి, కానిస్టేబుల్ దుకారు గొండే, జవాన్ రమేష్ సోడిగా గుర్తించారు. గాయపడిన మరో ఇద్దరు సిబ్బందిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు.

ఘటనా స్థలం నుంచి ఎస్ఎల్ఆర్, ఇన్సాస్, 303 రైఫిళ్లు వంటి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతాన్ని భద్రతా బలగాలు చుట్టుముట్టి, అదనపు బలగాలతో గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. ఈ ఆపరేషన్‌పై బీజాపూర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ మాట్లాడుతూ, ప్రస్తుతం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నందున పూర్తి వివరాలను వెల్లడించలేమని తెలిపారు.

## రూపాయి పతనంపై ఆందోళన లేదు, ఎందుకంటే

- మొదటి పేజీ తరువాయి

లేదని, దీనివల్ల ద్రవ్యోల్బణం లేదా ఎగుమతులపై ఎలాంటి ప్రభావం ఉండదని ఆయన స్పష్టం చేశారు. వచ్చే సంవత్సరం పరిస్థితి మెరుగుపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ యొక్క ఎడ్జ్ సమ్మిట్ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రూపాయి విలువ బుధవారం ఇంట్రాడేలో 90.30 వద్ద కనిష్ఠాన్ని తాకింది. ఇది మంగళవారం ముగింపుతో పోలిస్తే 34 శాతం క్షీణతను సూచిస్తుంది. ఎఫ్ఐఐ అమ్మకాలు, డాలర్‌కు కొనుగోళ్ల మద్దతు వంటి కారణాల వల్ల రూపాయి పతనం అవుతోందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. కాగా, రూపాయి పతనం విషయంలో విపక్షాలు కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి.

## రేవంత్ దిష్టిబొమ్మ దహనం

- మొదటి పేజీ తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో బీజేపీ కార్యకర్తలకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈక్రమంలో తోపులాట జరగడంతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం బీజేవైఎం, మహిళ మోర్చా కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు గాంధీ భవన న్ను ముట్టడించేందుకు వీహెచ్పీ, ఆర్ఎస్ఎస్ శ్రేణులు సైతం సమాయత్తమవుతున్నట్లు సమాచారం. ఈనేపథ్యంలోనే అక్కడ పోలీసులను భారీగా మోహరించారు.

# పంచాయతీ ఎన్నికల తర్వాత భూధార్ కార్డుల పంపిణీ

- మొదటి పేజీ తరువాయి

చేస్తున్నట్లు చెప్పారు. రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సచివాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడారు. "రాష్ట్రంలో 413 గ్రామాలకు నక్షాలు లేవు. ఇందులో ఐదు గ్రామాలను ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా సర్వే పూర్తి చేశాం. కొత్త సర్వే నంబర్లు, బై నంబర్లు ఇచ్చాం. ఈ గ్రామాల భూధార్ కార్డులు వచ్చాయి. పంచాయతీ ఎన్నికల తర్వాత సీఎం చేతుల మీదుగా పంపిణీ చేస్తాం. మిగిలిన 408 గ్రామాల్లో పట్టణ ప్రాంతాలు మినహా 373 గ్రామాల్లో రెండో విడత సర్వే చేసి సరిహద్దులు గుర్తిస్తాం. బై నంబర్లు ఇస్తాం. మూడో విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల చొప్పున ఎంపిక చేసి భూధార్ కార్డులిస్తాం. భూములు, సర్వే, రిజిస్ట్రేషన్ల శాఖల సమాచారంతో సింగిల్ పేజీ డిజిటలైజేషన్(ఒకే వేదిక ద్వారా)తో ప్రత్యేక పోర్టల్‌ను 2026 జనవరి నెలాఖరుకల్లా అందుబాటులోకి తీసుకొస్తాం.

**మరో 2,500 మంది సర్వేయర్లు..**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించాం. 10,954 గ్రామాలను క్లస్టర్ల వారీగా విభజించి జీపీవోలను నియమించాం. ఇటీవల లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాం. ఆస్తుల రిజిస్ట్రేషన్ల కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చి గంటల తరబడి చెట్ల కింద నిరీక్షించే పరిస్థితికి తెరదించాం. రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మూడు దశల్లో స్లాట్ బుకింగ్‌ను ప్రవేశపెట్టడమే కాకుండా ఈ–ఆధార్ సంతకం కూడా అమలు చేస్తున్నాం. దీని ద్వారా డబ్బు, సమయం ఆదా అవుతోంది. ప్రజలకు సౌకర్యంగా ఉండేలా కార్పొరేట్ స్థాయిలో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను దశల వారీగా నిర్మిస్తాం. గచ్చిబౌలిలో ఇప్పటికే సీఎం ఒక భవనానికి శంకుస్థాపన చేశారు.

హిల్ట్ పాలసీపై విమర్శలు సరికాదు

గత ప్రభుత్వం ఓఆర్ఆర్ లోపల వివిధ కాలుష్యకారక పరిశ్రమలను నియంత్రించేందుకు ఔటర్‌కు వెళ్లాలని జీవోలిచ్చింది. పారిశ్రామిక ప్రాంతాలను రెసిడెన్షియల్ ప్రాంతాలుగా బదిలీ చేసిన ఘటనలున్నాయి. తనకు నచ్చిన వారికి, ముడుపులు ఇచ్చినవారికి అప్పటి పురపాలిక శాఖ మంత్రి భూములు బదిలీ చేశారు. తమ ప్రభుత్వం హిల్ట్ పాలసీపై పూర్తి పారదర్శకంగా ముందుకు వెళ్తోంది. మార్కెట్ విలువలో కొంత శాతం చెల్లించాలని బహిరంగంగానే చెప్పాం. ఇందులో రహస్యమేముంది? ఆనాడు బదిలీ చేసిన పారిశ్రామిక భూముల చిట్టాలను విప్పుతాం. పదేళ్లలో జరిగిన బదిలీలపై వివరాలందిస్తాం. రూ.5 లక్షల కోట్లు అని అనవసర ప్రచారం చేస్తున్నారు. నిజాలు నిలకడ మీద తెలుస్తాయి. 111 జీవో పరిధిలోని ప్రాంతాల్లో కోర్టు ఉత్తర్వులు, చట్ట పరిధి ప్రకారం నిర్మాణాలుంటాయి. 2047 నాటికి జీహెచ్ఎంసీని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తాం" అని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా విలేకరుల ప్రశ్నలకు పొంగులేటి సమాధానమిస్తూ " దేవుళ్లను కించపరిచే విధంగా ఎప్పుడూ ఎవరూ మాట్లాడరు. రాష్ట్రంలో భాజపా బలమెంతో అందరికీ తెలుసు. పవన్‌కల్యాణ్ ఏం మాట్లాడారో తెలియదు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉంది. రాష్ట్రంలో 46 వేల మందికి అక్రిడిటేషన్ కార్డులివ్వాలనే ప్రతిపాదన ఉంది" అని చెప్పారు. సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్, స్టాంపులు–రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ రాజీవ్‌గాంధీ హనుమంత్ పాల్గొన్నారు.

**రెండు జిల్లాల సర్వే నివేదిక సమర్పిస్తాం**

ధరణిలో జరిగిన అక్రమాలపై పైలట్ ప్రాజెక్టు కింద రెండు జిల్లాల్లో విచారణ చేపట్టాం. త్వరలో నివేదిక వివరాలు బయటపెడతాం. వాటి ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా విచారణ చేపట్టి అక్రమార్కుల భరతం పడతాం. రాష్ట్రంలో ఇప్పటి వరకు వచ్చిన భూసమస్య దరఖాస్తుల్లో అర్హమైన వాటిని గుర్తించి జనవరి నెలాఖరులో పరిష్కరిస్తాం. ఆ తర్వాత రెవెన్యూ ట్రైబ్యునల్‌ను ఏర్పాటు చేసి భూ వివాదాలు లేకుండా చేస్తాం.

# పాపకొల్లు పంచాయతీ ప్రజలకు ఎన్నికలఅవగాహన సదస్సు లో పాల్గొన్నడిఎస్పి అబ్దుల్ రెహామాన్

సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలం లో పాపకొల్లు పంచాయతీ స్థానిక సంస్థ ఎన్నికల కొత్తగూడెం సీఐ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా డి.ఎస్.పి. ఎస్.కె అబ్దుల్ రెహ్మాన్ పాల్గొని పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఓటర్లకు మద్యం గాని డబ్బు గాని పంచే కార్యక్రమం చేయకూడదని ఎలక్షన్ల కమిషన్ నియమావళి ప్రకారం నడుచుకోవాలని శాంతి భద్రత కు భంగం వాటిల్లకుండా పోలీసు వారికి సహకరించాలని పాపకొల్లు పంచాయితీ ఇప్పుడే ప్రశాంతంగా ఉందని మళ్లీ రాజకీయాల పేరుతో ఊరిని చెడగొట్టొద్దని డి.ఎస్.పి అబ్దుల్ రహిమాన్ అన్నారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సిఐ శ్రీలక్ష్మి ఎస్సై బాధావత్ రవి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు





# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నాగుల సత్యనారాయణను గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి వైపు నడిపించండి



సీకే న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:కాంగ్రెస్ పార్టీ ఆలేరు శాసన సభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సారథ్యంతో పోతిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నాగుల సత్యనారాయణ గ్రామంలో గడపగడపకు తిరిగి ప్రచారం నిర్వహించారు.తనకు రాబోయే గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని మాట ఇస్తూ గ్రామంలో ప్రతి సమస్యలకు ముందుండి తమ వంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగుల ఆనంద్ వార్డు మెంబర్ల అభ్యర్థులు ఇంద్రల రేణుక సురేష్ యానగాని నర్సింహా ఇంద్రాల అంజయ్య ఎడమ మోహన్ రెడ్డి మెట్టు లలిత ముక్తల ఐలయ్య ఎల్లబోయిన రమేష్ జక్కు మల్లారెడ్డి నాగుల రమేష్ నాగుల జనార్దన్ యావగాని బిక్షం అమంద్ చారి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో మరణించిన సిద్దెల మాణిక్యం కుటుంబ సభ్యులను పరామర్శించిన

మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్



సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలంలోని కాకర్ల గ్రామంలో నిన్న రాత్రి గుండెపోటుతో మరణించిన సిద్దెల వెంకన్న తల్లి సిద్దెల మాణిక్యం కుటుంబ సభ్యులకు పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పిన మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నెకంటి సతీష్ కుమార్

ఈ కార్యక్రమంలో కాకర్ల %దీ=ూ% నాయకులు పదిమల రాంబాబు, రాచబంటి వెంకటనరసయ్య, %భూాజూ% మాజీ చైర్మన్ చీమలపాటి బిక్షం, జూలూరుపాడు మండల యువజన కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ జిడుగు రాఘవ, పాతర్లపాటి వెంకయ్య, చెరుకుమల్లి నవీన్ కుమార్, సోబ్బన్ని లాలయ్య,రాచాబంటి కృష్ణారావు, చెంగల కృష్ణారావు,, మిరియాల నాగరాజు, చర్ల నాగరాజు, మిర్యాల సాయికిరణ్ మరియు తదితరులు నాయకులు పాల్గొన్నారు....

# ఎంపీడీవో ఆధ్వర్యంలోప్రపంచ దివ్యంగుల దినోత్సవం ఘనంగా జరుపుకున్న అధికారులు



సి కే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జూలూరుపాడు స్థానిక ఉన్నత పాఠశాల నందు మండల స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూలూరుపాడు మండల అభివృద్ధి అధికారి పూరేటి అజయ్ మండల విద్యాశాఖ అధికారి శ్రీ బి. జుంకీలాల్ జూలూరుపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ తప్పెట లక్ష్మీ నరసయ్య గారు హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో దివ్యాంగ బాలబాలికలు వారి తల్లిదండ్రులు హాజరవడం జరిగింది.

తల్లిదండ్రులకి అవగాహన కార్యక్రమం నిర్వహించి అనంతరం అందరి అతిథులు యొక్క ప్రసంగాలు కొనసాగాయి. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి శ్రీ పూరేటి అజయ్ మాట్లాడుతూ ప్రభుత్వం తరఫునుండి ఎటువంటి ఆటంకాలు లేకుండా సకాలంలో దివ్యాంగులకు అన్ని రకాల పనులు చేసి పెట్టేందుకు వ్యవస్థ సిద్ధంగా ఉందని ఎవరూ అధైర్య పడద్దని తెలిపారు.

అనంతరం స్థానిక మండల విద్యాశాఖ అధికారి బి. జుంకీలాల్ మాట్లాడుతూ దివ్యాంగులు వారి యొక్క విద్య అభ్యాసం వంటి విషయాలలో ప్రభుత్వం ఎన్నో మంచి సౌకర్యాలు కల్పించిందని దివ్యాంగ బాలబాలికల యొక్క తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితుల్లో నిరుత్సాహ పడకుండా పిల్లల యొక్క సంపూర్ణ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

అనంతరం స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ జూలూరుపాడు ఉన్నత పాఠశాలలో ఒక స్పెషల్ ఎడ్యుకేటర్ %ూూ% మరియు మాచినపేట పాఠశాలలో మరొక స్పెషల్ ఎడ్యుకేటర్ %ూ+ు%, అలాగే మండలంలో ఇద్దరు ఐఆర్పీలు అందరూ కూడా ఈ పిల్లల యొక్క సకల అవసరాలను తీర్చడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని వీరి సేవలను వినియోగించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమానికి వక్తగా వ్యవహరించినటువంటి స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ జి. నాగ రమేష్ మాట్లాడుతూ ఇప్పటివరకు పిల్లలకు ఎటువంటి సౌకర్యాలు విద్యాశాఖ నుండి కల్పించబడ్డాయో వివరించారు. అలాగే వారానికి రెండు రోజులు అనగా సోమవారం మరియు బుధవారం ఉచిత ఫిజియోథెరపీ క్యాంపు స్థానిక జూలూరుపాడు ఉన్నత పాఠశాలలో నిర్వహించబడుతుంది దానిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అదేవిధంగా మండలంలోని దివ్యాంగ బాలబాలికల యొక్క గుర్తింపు మరియు వారి యొక్క అవసరాలు తీర్చడం వారికి సకాలంలో సమాచారం అందించి సదరం సర్టిఫికెట్లు మరియు సహాయ ఉపకరణాలు పొందే విధంగా కృషి చేసినటువంటి మండల ఐఇఆర్పిలు శ్రీ సాంబశివరావు మరియు శ్రీనివాస్ ఇద్దరినీ కూడా విద్యాశాఖ అధికారి అభినందించారు.

అనంతరం కార్యక్రమానికి హాజరైనటువంటి దివ్యాంగ బాలబాలికలు అందరికీ అండర్ 14 అండర్ 17 అనే విభాగాలుగా రన్నింగ్, మ్యూజికల్ చైర్, క్యారమ్స్, చెస్ లాంటి అనేక ఆటలు పోటీలు నిర్వహించడం జరిగింది.

ఈ ఆటలలో పాల్గొన్న దివ్యాంగ బాలబాలికలు అందరికీ బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది.

అనంతరం కార్యక్రమానికి హాజరైనటువంటి అందరికీ భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి హాజరైనటువంటి వారిలో స్థానిక ప్రజలు, దివ్యాంగ బాలబాలికలు వారి తల్లిదండ్రులు, ఉన్నత అధికారులు, జూలూరుపాడు ఉన్నత పాఠశాల సిబ్బంది మరియు ఉపాధ్యాయులు, ఫిజియోథెరపిస్ట్ మేడం శ్రీజ అలాగే పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న దివ్యాంగ బాలబాలికలు కూడా ఉన్నారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకోవడానికి సహకరించినటువంటి ప్రతి ఒక్కరికి కూడా ధన్యవాదాలు తెలపడం జరిగింది.

# పారుపల్లి గ్రామం అభివృద్ధి లక్ష్యంగా బిజెపి బలపరిచిన లగ్గాని అనిత రంగయ్య గౌడ్ గ్రామంలో గడపగడపకు ప్రచారం





సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:సర్పంచ్ అభ్యర్థి అనిత రంగయ్య గౌడ్ ఆత్మకూరు (ఎం), డిసెంబర్ 03 యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం బీజేపీ బలపర్చిన పారుపల్లి సర్పంచ్ అభ్యర్థి లాగ్గని అనిత రంగయ్య గడపగడప తిరుగుతూ ప్రచారం చేశారు. అధికారం కాదు అభివృద్ధి ముఖ్యం అని ఓటర్లతో మమేకమై ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లాగ్గాని రమేష్ గౌడ్,బూడిద రాములు, పోటీ చేసే వార్డు మెంబర్లు1వ వార్డు సుజాత, 2వ వార్డు బొద్దు సాగర్,3 వార్డు పోలేపాక జ్యోతి,4వ వార్డు, దయ్యాల రేణుక,5వ వార్డు కావ్య,6వ వార్డు బద్దీపడిగే హరీష్ రెడ్డి,7వ వార్డు బయ్యని సురేష్,8వ వార్డు వత్తూరి వీర సోమయ్య,సోమరాజ్, కిషన్ రెడ్డి, లక్ష్మినారాయణ, రాంరెడ్డి, మహేష్,కిష్టయ్య,కుమార్, చంద్రయ్య,కృష్ణమూర్తి,సురేష్,నర్సయ్య, ఐలయ్య, వీరస్వామి, మల్లారెడ్డి, మహేష్ ,తదితరులు పాల్గొన్నారు

# చింతకాని మండలంలో రెండు పంచాయతీలు ఏకగ్రీవం....





సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండలం రాఘవపురం పంచాయతీ ఎస్టీ రిజర్వేషన్ కావడంతో సిపిఐ పార్టీ మద్దతుదారులు సిపిఐ పార్టీ చెందిన కాంపల్లి విజయం సిపిఐ పార్టీ సర్పంచ్ ఏకగ్రీవ ఎన్నుకోవడం జరిగింది అదే కుటుంబానికి చెందిన కాంపల్లి రమేష్ వార్డ్ నెంబర్ గా ఏకగ్రీవ%శీ% ఎన్నుకోవడం జరిగింది చింతకాని మండలం రేపల్లెవాడు గ్రామపంచాయతీ అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖమ్మం మాజీ మార్కెట్ ఉపాధ్యక్షులు మడిపల్లి భాస్కర్ కోడలు మడిపల్లి అంబిక రేపల్లెవాడ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఏకగ్రీవ ఎన్నికయ్యారు

# కూరెళ్ల సర్పంచ్ గా సిపిఐ కాంగ్రెస్ బలపరిచిన కూరెళ్ల మమత రమేష్ ను ఆశీర్వదించండి గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తాం



సీకే న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:కూరెళ్ళ గ్రామ ప్రజలు తనను ఆదరించి సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు మండల పరిధిలో కూరెళ్ల గ్రామం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కురెళ్ళ మమత రమేష్ గడపగడపకు తిరుగుతూ కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేయాలని మన గ్రామం ఎన్నో అభివృద్ధి పనులు చేయించుకోవాలని మనస్ఫూర్తిగా నా గ్రామ ప్రజలను తెలియచేయుచున్నాను అభివృద్ధి లక్ష్యంగా ముందుకు కొనసాగుతున్నాను ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సత్యనారాయణ, వైస్ ఎంపీపీ పద్మ పాపయ్య ,సిపిఐ మండల నాయకులు వెంకటేష్ ,చంద్రయ్య, రమేష్ ,కాంగ్రెస్ సిపిఐ బలపరిచిన కూరెళ్ళ మమత రమేష్ ,లింగయ్య, సాయి, ఉప్పల నరసయ్య ,సహదేవ్, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రహీంఖాన్ పేట సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

సర్పంచ్ అభ్యర్థి సుధాగాని కళావతి లింగయ్య



సి.కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్: ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 3 మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలో బీఆర్ఎస్ బీజేపీ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సుధాగాని కళావతి లింగయ్య ఇంటి ఇంటికి తిరిగి ఓటర్లను తనకు రాబోయే గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అన్నారు. గెలిపిస్తే రహీంఖాన్ పేట గ్రామాన్ని అభివృద్ధి చేస్తా అని పలు సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగులకు ప్రత్యేక చట్టాలు

● జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి.




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ( వెంకటేష్),డిసెంబర్ 3 ,** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఇల్లందు కోర్టు నందు ఇల్లందు మండలం న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో న్యాయ చైతన్య సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులను చిన్నచూపు చూసే ధోరణిని ఉందని ఆ ధోరణిని మార్చుకోవాలని వారికి కూడా ప్రత్యేక చట్టాలు ఉంటాయని, చదువు , ఉద్యోగాల భర్తీ, పనిచేసే విషయంలో వారికి కూడా సమాన హక్కులు ఉంటాయని, దివ్యాంగులు సొంత తెలివితేటలతో ఇదేనా వ్యాపారాన్ని ప్రారంభించినట్లయితే తక్కువ వడ్డీతో బ్యాంకుల ద్వారా రుణాలు పొందవచ్చని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగుల సేతు యాప్ అనే ప్రత్యేక యాప్ ను ఏర్పాటు చేసినారు. ఈ యాప్ ద్వారా చదువుకున్న దివ్యాంగులు వారి సర్టిఫికెట్లు అప్లోడ్ చేసుకొని ఉద్యోగ నోటిఫికేషన్లు కోసం సులభంగా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉంటుందని, ఈ యాప్ గురించి అవగాహన లేని దివ్యాంగులు దగ్గర్లో ఉన్న మీసేవ కేంద్రాన్ని సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చని వెసులు బాటు ఉంటుందని, ఈ సందర్భంగా తెలిపినారు. అనంతరం జడ్జి చేతుల మీదుగా ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులను శాలువాతో సత్కరించి, వారికి పండ్లు ఫలాలు అందించినారు. ఈ కార్యక్రమంలో జడ్జి తో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంపెల్లి ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్, జూనియర్, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆ గ్రామంలో కలిసివస్తున్న ఉంగరం గుర్తు !!




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**రామకృష్ణపురం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఉంగరం గుర్తు కింద పోటీ చేస్తున్న కురుగుంట్ల సుభద్రమ్మ ఈసారి కూడా ప్రజల ఆశీర్వాదాలను సొంతం చేసుకుంటూ చరిత్రలో నిలిచే విజయం సాధిస్తారని. ఈ గ్రామం ఇప్పటివరకు ఏ ఎన్నిక చూసినా ఉంగరం గుర్తుపై ప్రజల నమ్మకం, అభిమానం, ఆశీర్వాదం ఎప్పుడూ అఖండంగా నిలిచిందని ఆ నమ్మకమే ఈసారి కూడా సుభద్రమ్మ విజయానికి శు భసూచకంగా మారుతుంది అని గ్రామ ప్రజలు ఆశిస్తున్నారు.

సుభద్రమ్మ వెనుక నిలబడి ఉన్న కురుగుంట్ల పెద్ద సైదారెడ్డి ఆశయాలు %ొ%ఆ ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న రవీంద్రరెడ్డి నిస్వార్థ నాయకత్వం%ొ%గ్రామ ప్రజల మన్ననలు, ప్రేమ, అభిమానం అన్నీ ఆమెకు కుటుంబానికి అండగా నిలుస్తాయని ఆశిస్తున్నారు.ఈసారి సుభద్రమ్మ చేతుల్లో విజయ పతాకాన్ని ఎగరవేయడం ఖాయమని కుటుంబ సభ్యులు భావిస్తున్నారు.

# రైతులకు సేంద్రియ వ్యవసాయం ద్వారా అధిక దిగుబడి.

-జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్.

**పాడేరు డిసెంబర్ 3 సి కే న్యూస్** ప్రజలు ఆరోగ్యంగా సుఖ సంతోషాలతో జీవించాలంటే రైతులు సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించిన పంటలను, మిల్లెట్స్‌ను వినియోగించాలని,అలాగే రైతులు అధిక లాభాలు అర్జించాలంటే సేంద్రియ వ్యవసాయం తప్పనిసరిని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సూచించారు. బుధవారం ఉదయం గుత్తులపూర్ గ్రామంలో జరిగిన "రైతన్న మీకోసం" ముగింపు సమావేశంలో పాల్గొన్నారు.నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, ఉద్యానవన ఆధారిత పంటలు, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు వంటి ఐదు సూత్రాల కార్యక్రమంపై రైతులకు వివరించమన్నారు. నీటి భద్రత, బిందు సేద్యం, స్ప్రింకింగ్స్ పద్ధతి ద్వారా వ్యవసాయ%శీ% సులభత్రం చేసుకోవాలన్నారు.

ఘణ జీవామృతము, ధ్రువ జీవ అమృతము, వినియోగించడం, సేంద్రీయ వ్యవసాయం వల్ల భూసారన్ని పెంచుకొని ఆదికా దిగుబడులు నిచ్చే వంగరాలు వినియోగించుకొని అధిక లాభం పొందాలన్నారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా పండే పంటలు వాడటం వల్ల ప్రజలు ఆరోగ్యము,జీవన జీవన పరిణామనం పెరుగుతుందని అన్నారు.

పశుగ్రాసం,పూల , పండ్ల తోటలలో సేంద్రియ ఎరువులు వినియోగించి, సూక్ష్మ తుంపర సేద్యం, సాంకేతికపరంగా డ్రోన్ లను వినియోగం ద్వారా నీటిని పొదుపు చేసి అధిక దిగుబడులు పొందాలని అన్నారు.

పిఎం కిసాన్ పథకంద్వారా రైతులను బలోపేతం చేయడానికి రైతులకు సంవత్సరానికి 20 వేల చొప్పున మూడు దఫాలుగా వ్యవసాయ ఉత్పత్తులు, వ్యవసాయ పెట్టుబడులు మరియు పనిముట్లు వినియోగం కొరకు ప్రభుత్వము నుండి మద్దతు మద్దతుగా రుణము మంజూరు చేస్తుందన్నారు.

# 19 వ భారత స్కౌట్స్ మరియు గైడ్స్ జాతీయ జంబోరీలో పాల్గొన్న మార్గదర్శిని హైస్కూల్ విద్యార్థులు



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్) డిసెంబర్ 3 :** నవంబర్ 23 నుండి 30 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నోలో ఘనంగా నిర్వహించబడిన భారత స్కౌట్స్ మరియు గైడ్స్ 19వ జంబోరి కార్యక్రమంలో ఇల్లందు మార్గదర్శిని పాఠశాల నుండి తొమ్మిది మంది స్కౌట్స్ మరియు ఆరుగురు గైడ్స్ తెలంగాణ రాష్ట్ర తరపున పాల్గొన్న వివిధ పాఠశాలలతోపాటు పాల్గొన్నారు. వీరికి పాఠశాల స్కౌట్ మాస్టర్ అజిత్ కుమార్ సారథ్యం వహించారు. ఈ జంబోరీలో దాదాపు 250 అంశాలలో వివిధ స్థాయిలలో పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో పాఠశాల నుండి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని బహుమతులు, సర్టిఫికెట్స్ మరియు ట్రోఫీలను గెలుపొందారు. పాఠశాల డైరెక్టర్స్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యాదగిరి రాంబాబు మరియు అర్వపల్లి రాధాకృష్ణలు విద్యార్థినీ విద్యార్థులను మరియు స్కౌట్ మాస్టర్ అజిత్ కుమార్ ను అభినందించి తమ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాధాకృష్ణ మాట్లాడుతూ ఇల్లందు నుండి మొదటిసారి ఈ కార్యక్రమానికి హాజరైన ఘనత వారి పాఠశాలకు చెందుతుందని అన్నారు అదేవిధంగా తమ మీద విశ్వాసాన్ని ఉంచి తమ పిల్లలను దాదాపు 15 రోజులు పాటు ఈ కార్యక్రమం కోసం పంపించినందుకు తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, ఆరోగ్యం వంటి విషయాలలో నైపుణ్యాలు పెంపొందించడానికి విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలియజేశారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపాలి.

● కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**విశాఖపట్నం డిసెంబర్ 3 సి కే న్యూస్** ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారంలో అధికారులు పోలీసులు ప్రత్యేక చొరవ చూపాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సాయం తీసుకొని త్వరగా ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సూచించారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ మీటింగు హాలులో బుధవారం సాయంత్రం జరిగిన జిల్లా విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబు, సీపీ శంఖబ్రత బాగ్చీలతో కలిసి ఆయన పాల్గొన్నారు. గత సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న చర్యలపై అధికారులను ఆరా తీశారు.విచారణ పూర్తయిన కేసుల్లో పీపీల సాయం తీసుకొని ముందుకు సాగాలని, విచారణ దశలో ఉన్నవాటిలో వేగం పెంచాలని సూచించారు. విచారణ దశలో 113, పెండింగ్ ట్రయిల్ లో 689 కేసుల విషయంలో అధికారులు పీపీలు సమన్వయంతో వ్యవహరించాలన్నారు.

సఫాయి కర్మచారీలకు, వారి కుటుంబ సభ్యులకు ఉపాధి శిక్షణ.

సఫాయి కర్మచారీలుగా పని చేసిన వారికి, వారి కుటుంబ సభ్యులకు ఉపాధి శిక్షణ అందించాలని, తద్వారా స్వయం ఉపాధి లేదా కంపెనీల్లో ఉద్యోగావకాలు కల్పించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. వీరిని గుర్తించేందుకు ఇప్పటికే నిర్వహించిన సర్వే వివరాలను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.రైల్వే పరిధిలో సఫాయి కర్మచారీల




సమస్యలపై సభ్యులు కొన్ని సమస్యలను ప్రస్తావించగా సానుకూలంగా స్పందించి చర్యలకు ఉప క్రమించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. 37వ వార్డులో సులభ్ కాంప్లెక్స్ నిర్వహణ అధ్వానంగా ఉందని, నీరు లేదని కమిటీ సభ్యుడు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ఆయన నగర పరిధిలోని అన్ని సులభ్ కాంప్లెక్సులను పరిశీలించాలని, రన్నింగ్ వాటర్ ఏర్పాటు చేయాలని జీవీఎంసీ అధికారులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ వసతి గృహాల్లో మరుగుదొడ్ల నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.సమావేశాల్లో పండుల రవీంద్రబాబు, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, డీసీపీలు మణికంఠ, మేరీ ప్రశాంతి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ కె. రామారావు, ఇన్చార్జి డీఆర్వో సత్తిబాబు, విశాఖ ఆర్డీవో సుధాసాగర్, పలువురు ఏసీపీలు, వివిధ విభాగాల అధికారులు, కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, రాంబాబు, ఆంజనేయ, మాలతి తదితరులు పాల్గొన్నారు

# రైతన్న నీకోసం వర్క్ షాప్



**నాచవరం సి కే న్యూస్** నాతవరం మండలం గొలుగొండపేట రైతు సేవా కేంద్రం నందు రైతన్న నీకోసం వర్క్ షాప్ ఏర్పాటు చేశారు. మండల వ్యవసాయ అధికారి జి సుగుణ మాట్లాడుతూ వ్యవసాయ మరియు అనుబంధ శాఖలకు సంబంధించిన రాబోయే ఖరీఫ్ మరియు రబీ లకు సంబంధించిన సిద్ధం చేశామని అన్నారు. నీటి భద్రత. డిమాండ్ ఆధారిత పంటలు. అగ్రిటెక్. ఫుడ్ ప్రాసెసింగ్. ప్రభుత్వ మద్దతు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కరక సత్యనారాయణ. నాతవరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ. చిట్టిబాబు. దొరబాబు. మరియు అనుబంధ శాఖల రైతులు పాల్గొన్నారు.

# మావోయిస్టు పార్టీ సానుభూతిపరుల పై బైండోవర్ నమోదు



**నాతవరం, సి కే న్యూస్** , మావోయిస్టు వారోత్సవాలలో ముందస్తు చర్యల్లో భాగంగా బుధవారం నాతవరం మండలం కొయ్యూరు మండలం సరిహద్దు గ్రామాలైన సరుగుడు పంచాయతీలో గల 12 మంది సానుభూతిపరులకు నర్సీపట్నం రూరల్ సి.ఐ .ఎల్, రేవతమ్మ, ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిలీషియా సభ్యులకు తాండవ దళంలో పనిచేసి లొంగిపోయిన మావోయిస్టులకు కౌన్సెలింగ్ ఇచ్చామని అన్నారు ఎవరైనా కొత్త వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే వారికి ఆశ్రయం కల్పించవద్దని పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని ఆమె అన్నారు తహసిల్దార్ కార్యాలయంలో 12 మందిపై బైండవర్ కేసులు నమోదు చేశారు ఆమె వెంట నాతవరం ఎస్సై వై తారకేశ్వరరావు ఉన్నారు,

# రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి.




● కలక్టర్ విజయ కృష్ణన్.

**బుచ్చయ్యపేట/అనకాపల్లి డిసెంబర్ 3 సి కే న్యూస్** రైతులు రసాయనిక ఎరువుల వాడకాన్ని క్రమేపీ తగ్గించాలని, ప్రకృతి వ్యవసాయం పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణ అన్నారు. బుధవారం కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రంలో మండల స్థాయి రైతన్న మీకోసం వర్క్ షాప్ లో ఆమె పాల్గొన్నారు.భవిష్యత్ తరాల ఆరోగ్యం దృష్ట్యా, మోతాదుకు మించి ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడకం చేపట్ట వద్దు అన్నారు.గాలి,నీరు,ఆహారం కలుషితం కాకుండా చూసుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు.జిల్లాలోని 24కి 12 మండలాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నాయి అన్నారు. మిగిలిన మండలాల్లో వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు ఏర్పాటుకి చేపట్టే భూసేకరణకు రైతులు సహకరించాలన్నారు.




ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు మాట్లాడుతూ చోడవరం నియోజకవర్గాన్ని అగ్రికల్చరల్ హబ్ గా రూపొందిస్తామన్నారు. ప్రతి మండలంలో కోల్డ్ స్టోరేజ్ లు నిర్మాణం చేపడుతామన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే చోడవరం నియోజకవర్గంలో 80వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.సరియైన ప్రణాళిక బద్ధంగా సాంకేతికతను సద్వినియోగం చేసుకుని సాగు చేస్తే వ్యవసాయం లాభసాటిగా మారుతుందన్నారు.కూటమి ప్రభుత్వం ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకంలో ఏడాదికి రూ20వేలు పెట్టుబడి సాయం అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆదర్శ రైతులను సత్కరించారు. ఈసమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆశా దేవి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి వై. శ్రీనివాస్, తహసిల్దార్ ఎం. లక్ష్మి, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల. సత్యనారాయణ, సర్పంచ్ ఆదిసత్తిబాబు మండల వ్యవసాయాధికారి భాస్కరరావు, కెవికె శాస్త్రవేత్తలు నక్కా.సత్తిబాబు,రాజ్ కుమార్, కిషోర్ కుమార్, మొదలగు వారు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాలనీ, సాయిరాం కాలనీ లో రూ.28 లక్షలతో అభివృద్ధి పనులుకు శ్రీకారం.

5 వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత.

**మధురవాడ సి కే న్యూస్** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఐదవ వార్డు లో చురుకుగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు మొల్లి హేమలత అన్నారు. బుధవారం వార్డు పరిధిలో సాయిరాం కాలనీ, వైయస్సార్ కాలనీలలో సుమారు రూ.28 లక్షలతో చేపట్టుతున్న అభివృద్ధి పనులకు ఆమె ఈరోజు భూమి పూజ చేశారు. అనంతరం కార్పొరేటర్ హేమలత మాట్లాడుతూ అధికారం చేపట్టిన తర్వాత నుండి రాష్ట్రం అభివృద్ధిలోనూ సంక్షేమంలోనూ పరుగులు పెడుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారాధ్యంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రముఖ దిగ్గజ కంపెనీలు సైతం క్యూ కడుతున్నాయని, సమర్థుడైన నాయకుడు ఉంటే దేశం సుభిక్షంగా ఉంటుందని ఆమె అన్నారు. ఐదవ వార్డు పరిధిలో గల శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు సహకారం తో సుమారు 12 కోట్ల నిధులతో రోడ్లు కాలువలు,మెట్ల మార్గాలు మరియు భూగర్భ డ్రైనేజీ పనులు చేపట్టడం జరుగుతుందని, ఇంకా వార్డులో త్రాగునీటి సమస్య పరిష్కారానికి ప్రణాళికలో రచించడం జరిగిందని దశలవారీగా అన్ని పనులు పూర్తి చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు,ఈగల రవికుమార్,బొడ్డేపల్లి రంగారావు,రోణంకి నారాయణరావు,కర్రి సన్యాసిరావు,యోగేశ్వరరావు, పాపారావు,అరుణజ్యోతి, ఓలేటి శ్రావణ్, వంక నూకరాజు,



కోసూరు మాధవ, ఇమంది రాజు, ప్రమీల దేవి, దేవా, శివ సంతోష్, అప్పారావు, మదీనా, లక్ష్మీనారాయణ కాలనీ వాసులు పాల్గొన్నారు

# సీఎం లోకేష్... టాక్ ఆఫ్ హస్తిన



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఢిల్లీ స్థాయిలో పట్టు సంపాదించారు. ఏపీకి భవిష్యత్ నేతగా ఇప్పటికే హస్తినలో ముద్రపడిపోయారు. అనేక మంది కేంద్ర మంత్రులు సయితం లోకేశ్ త్వరలోనే కీలకమైన పదవి చేపట్టనున్నారని వ్యాఖ్యానిస్తున్నారు. కేవలం రెండేళ్లలోనే లోకేశ్ ఈ రేంజ్ లో దూసుకుపోయారు. తండ్రి చంద్రబాబు రాజకీయ వారసత్వంతో పాటు తండ్రి ఎన్టీఆర్ లెగసీని కూడా ఒడిసిపట్టుకుని తాను నాయకుడుగా ఎదిగేందుకు ఉపయోగించుకున్నారు. ఇప్పటికే హస్తినలో లోకేశ్ గురించి పెద్ద స్థాయిలో చర్చ జరుగుతుంది. చంద్రబాబు నాయుడు ఇప్పటికే నాలుగు దఫాలుగా ముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టడంతో లోకేశ్ పగ్గాలు చేపట్టడం ఎంతో దూరం లేదని అనుకుంటున్నారు. నేడు కూడా ఢిల్లీలో ఆయన పర్యటిస్తున్నారు.కానీ చంద్రబాబు నాయుడు వయసు మీదపడినా ఆరోగ్యంగా ఫిట్ గా ఉన్నారు. ఆయన ఏపీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తరహాలో ఎక్కువ కాలం రాష్ట్ర రాజకీయాల్లోనే ఉండాలని భావిస్తున్నారు. కానీ దీపం ఉండగానే ఇల్లు చక్కపెట్టుకోవాలని భావించిన చంద్రబాబు నిన్న మొన్నటి వరకూ పార్టీ కార్యక్రమాలతో పాటు అన్ని విషయాలను లోకేశ్ కు అప్పగించిన చంద్రబాబు పాలనపరమైన విషయాల్లోనూ లోకేశ్ ను చురుగ్గా పాల్గొనేలా చేస్తున్నారు. మంత్రిగా ఉన్న లోకేశ్ ను తన వెంట తిప్పుకుంటున్నారు. పుట్టపర్తికి ప్రధాని వచ్చినా, రాష్ట్రపతి వచ్చినా, ఉప రాష్ట్రపతి వచ్చినా చంద్రబాబుతో పాటు లోకేశ్ కూడా హాజరవ్వడాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు ఈ ధోరణితోనే చూస్తున్నారు.నారా లోకేశ్ కూడా ఏ స్థాయిలో తొందరపడటం లేదు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రిగా పవన్ కల్యాణ్ తర్వాత తాను అంటూ బయటకు కనిపించే ప్రయత్నం చేస్తున్నారు. మరొకవైపు రాష్ట్రంలో ఇప్పటికే పట్టు పెంచుకున్న నారా లోకేశ్ ఢిల్లీ స్థాయిలో పరిచయాలు, పట్టు పెంచుకునే కార్యక్రమంలో భాగంగా వరసగా హస్తిన చుట్టూ తిరుగుతున్నారు. ఇక విదేశాల్లో కూడా ఆయన పర్యటిస్తూ నాటి చంద్రబాబు తరహాలోనే పార్టీని బలోపేతం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపిస్తుంది. ఇప్పటికిప్పుడు లోకేశ్ ను అత్యున్నత పదవిలో చూడకపోయినా ఆయన ట్రైనింగ్ పూర్తయి సిద్ధంగా ఉన్నారని, ఏ సమయంలోనైనా కీలక పదవి చేపట్టే అవకాశముందని పార్టీ నేతలే అంగీకరిస్తున్నారు. అందుకే లోకేశ్ వద్దకు నాయకులు క్యూ కడుతున్నారు. గత ఎన్నికలకు ముందు నుంచే ఈ రకమైన అభిప్రాయం వినిపించినా రెండేళ్లకు అది రెట్టింపయిందని అంటున్నారు.

# విజయసాయికి చెక్ పెట్టిన టీడీపీ



మాజీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి బీజేపీలో చేరాలని చేసిన ప్రయత్నాన్ని కొందరు అడ్డుకున్నారు. అయితే ఆయన ఎప్పుడో బీజేపీలో చేరాల్సింది. అయితే ఒక రకంగా వైసీపీ ఆడిన నాటకంలో ఇది వికటించిందంటున్నారు. విజయసాయిరెడ్డి నేరుగా వైసీపీ నుంచి వచ్చి బీజేపీలో చేర్చుకునే పరిస్థితి లేదు. ఎందుకంటే చంద్రబాబు నాయుడు అవసరం బీజేపీకి ఉంది. కేంద్ర ప్రభుత్వంలో చంద్రబాబు అవసరం బీజేపీకి లేకపోతే 2014 ఎన్నికల్లో ఓటమి తర్వాత సుజనా చౌదరి, సీఎం రమేష్ వంటి వారు చేరిన తరహాలోనే విజయసాయిరెడ్డి కూడా బీజేపీలో చేరే వారు. కానీ సాయిరెడ్డిని బీజేపీలో చేర్చుకుంటే టీడీపీ అంగీకరించదు. అందుకే బీజేపీలో ఆయన చేరికకు రెడ్ సిగ్నల్ పడిందంటున్నారు.బీజేపీలో చేరడానికే విజయసాయిరెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. అందుకే జగన్ కు వ్యతిరేకంగా ఏమీ మాట్లాడకపోయాని ఆయన చుట్టూ ఉన్న కోటరీపైన మాత్రమే విమర్శలు చేశారు. జగన్ ను మంచి నేతగానే ఇప్పటికీ మాట్లాడుతున్నారు. రెండు సార్లు రాజ్యసభ పదవి ఇచ్చిన జగన్ కు, అదే సమయంలో జగన్ ఆస్తుల చిట్టా అంతా తెలిసిన విజయసాయిరెడ్డి బంధాన్ని ఎవరూ అంత తేలిగ్గా తుంచలేరు. సాయిరెడ్డి వైసీపీ నుంచినేరుగా బయటకు వచ్చి బీజేపీలో చేరితే తప్పుడు సంకేతాలు వెళతాయని భావించి, ఆ పార్టీకి, రాజ్యసభకు

రాజీనామా చేసిపడేశారు సాయిరెడ్డి. అయితే టీడీపీ మాత్రం సాయిరెడ్డిని జగన్ కోవర్టుగానే భావిస్తుంది. అందుకే బీజేపీలో సాయిరెడ్డి చేరికను అడ్డుకుందంటున్నారు.విజయసాయిరెడ్డి తనకు పవన్ కల్యాణ్ తో సత్సంబంధాలున్నాయంటున్నారు. చంద్రబాబు తో తనకు విభేదాలు లేవని చెబుతున్నారు. కానీ విజయసాయిరెడ్డిని ఎవరూ నమ్మడం లేదు.పార్టీలో చేర్చుకోవడానికి సిద్ధపడటం లేదు. సాయిరెడ్డి, జగన్ కు మాత్రమే కాదు వైఎస్ కుటుంబంతో ఆయనకు కొన్ని దశాబ్దాలుగా ఉన్న సంబంధాలు వేరు చేయలేనివి. ఆడిటర్ గా వైఎస్ కుటుంబానికి చెందిన ఆస్తులను పరిరక్షించేందుకు ఆయన కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే సాయిరెడ్డి టీటీడీ మెంబర్ అయ్యారు. అందుకే జగన్ కోవర్టుగానే విజయసాయిరెడ్డిని చూస్తున్నారు. సాయిరెడ్డిని ఏ రాజకీయ పార్టీ నమ్మక పోవడంతో తిరిగి జగన్ వద్దకు చేరడానికి సిద్ధమవుతున్నారన్న ప్రచారం కూడా జరుగుతుంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# ఇక మొత్తం నాలుగు బ్యాంకులే...




**ముంబై, డిసెంబర్ 3,**
ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులను విలీనం చేసింది. అప్పట్లో కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం సంచలనం సృష్టించింది.. ఇప్పుడిక మళ్లీ విడత విలీన ప్రక్రియకు కేంద్రం సిద్ధమవుతున్న తెలుస్తోంది. ఇప్పటికిప్పుడు కేంద్రం ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక అసలైన అంతరార్థం ఏంటనేది సామాన్యులకు అంతు పట్టకుండా ఉంది. ప్రస్తుతం మన దేశంలో ప్రభుత్వ రంగ బ్యాంకులు 12 వరకు ఉన్నాయి. వీటి సంఖ్యను నాలుగు వరకు తగ్గించాలని కేంద్రం భావిస్తోంది. తద్వారా నాలుగు పెద్ద బ్యాంకులుగా మారుస్తామని చెబుతోంది.. ఇకపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా %–% యూనియన్ బ్యాంకులు మాత్రమే ఉంటాయని తెలుస్తోంది. మిగతా బ్యాంకులను వీటిలో విలీనం చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంకు విలీనం. గతంలో యూనియన్ బ్యాంకులో ఆంధ్ర బ్యాంకు విలీనమైంది. ఇప్పుడు కెనరా బ్యాంకు, యూనియన్ బ్యాంక్ విలీనం అయ్యే అవకాశం కనిపిస్తోంది. వీటికింద ఇండియన్ బ్యాంకు, యూకో బ్యాంక్ లను తీసుకొస్తారని ప్రచారం జరుగుతుంది. తద్వారా ఏర్పాటయ్యే పెద్ద బ్యాంకు తోపాటు, వచ్చే రోజుల్లో కేవలం ఎస్బిఐ, పిఎన్బి, బి ఓ బి లను మాత్రమే కొనసాగించే ఆలోచనలో కేంద్రం ఉన్నట్టు తెలుస్తోంది. ఇక ఇతర మధ్య తరహా ప్రభుత్వ రంగ బ్యాంకులైన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, ఎస్బిఐ, పిఎన్బి, బి ఓ బి లో విలీనం చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. మరోవైపు పంజాబ్ అండ్ సింధు బ్యాంకుపై ఇప్పటివరకు కేంద్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. ఇప్పటికైతే విలీనం గురించి చర్చలు మాత్రమే జరుగుతున్నాయి. ఆర్థిక మంత్రి ఆమోదం కోసం ఫైల్ పంపించిన తర్వాత.. అక్కడి నుంచి అనుమతి అనేది లభించిన తర్వాత.. క్యాబినెట్ సెక్రటేరియట్ లో ఉన్నతాధికారుల అభిప్రాయాలను తీసుకుంటారు. ఆ తర్వాత ప్రధాన కార్యాలయం వరకు పంపిస్తారు. మార్కెట్లను నియంత్రించే సెబీ పరిశీలనకు కూడా ఈ ఫైల్ వెళ్తుంది. ఇవన్నీ ఓకే అయితే వచ్చే ఏడాది విలీన ప్రక్రియ పూర్తవుతుంది. ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి విడత విలీన ప్రక్రియలో 27 నుంచి 12 వరకు బ్యాంకుల సంఖ్యను తగ్గించారు. బ్యాలెన్స్ షీట్లను బలోపేతం చేయడం.. కార్యాలయాల సామర్థ్యాన్ని మెరుగుపరచడం.. అంతర్జాతీయంగా పోటీని పెంచడం వంటి వాటి ద్వారా బ్యాంకుల విలీన ప్రతిపాదనను ఆర్థిక శాఖ రూపొందించినట్లు తెలుస్తోంది.. పెద్ద బ్యాంకులుగా ఏర్పాటు చేయడం వల్ల ఖాతాదారుల్లో కూడా విశ్వసనీయత పెరుగుతుందని ఆర్థిక శాఖ అధికారులు భావిస్తున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు(వేశాలపల్లి, పెద్దకుంటపల్లి)లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ... రైతులు శ్రమించి పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రజా ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరలు పొందాలని రైతులను ఎమ్మెల్యే కోరారు. రైతుల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.

## ఆర్ధరాత్రి టిప్పర్ బీభత్సం

మలక్పేట్ పోలీసు స్టేషన్ పరిధిలోని ముసరాంబాగ్ (క్రాస్ రోడ్డు టవర్ వద్ద) మంగళవారం ఆర్ధ రాత్రి భయానక రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సిగ్నల్ పడడంతో ఆగి ఉన్న లారిని, అస్మాన్ఘడ్ గడ్డ పై నుంచి వేగంగా వచ్చిన టిప్పర్ అదుపుతప్పి డివైడర్ ను దాటి ఢీకొంది. టిప్పర్ డ్రైవర్ వాహనం వదిలి పరారైనట్లుగా సమాచారం. ఈ ఘటనలో టిప్పర్...లారీ, మధిర వెళ్తున్న ఆర్టీసీ బస్సు, ఒక కార్ ను ఢీ కొనడం తో నాలుగు వాహనాలు ధ్వంసం కావడం జరిగింది. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు అందరూ సురక్షితంగా బయటపడ్డారు.అదృష్టవశాత్తూ రాత్రి సమయం కావడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ సమయంలో హైదరాబాద్ నుండి వివిధ రాష్ట్రాలకు ప్రభుత్వ, ప్రైవేట్ టూరిస్ట్ బస్సులు బయలుదేరుతుండడంతో, ప్రమాద స్థలంలో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు క్షణాల్లో అక్కడికి చేరుకుని ట్రాఫిక్ను పునరుద్ధరించారు.టిప్పర్ బ్రేక్ ఫెయిల్ అయ్యాయా? లేక డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడా? అనే కోణాల్లో మలక్పేట్ పోలీసులు విచారణ ప్రారంభించారు.

## జనసేనలోకి హేమ

సినీ పరిశ్రమకు చెందిన చాలామంది వ్యక్తులు రాజకీయాల్లో రాణించారు. అయితే అందులో సక్సెస్ అయిన వారు కొంతమందే. ఆర్కే రోజా రాజకీయాల్లోకి వచ్చి మంత్రి స్థాయికి ఎదిగారు. ఆపై పవన్ కళ్యాణ్ సైతం ఈ రాష్ట్రానికి డిప్యూటీ సీఎం అయ్యారు. మెగా బ్రదర్ నాగబాబు సైతం ఎమ్మెల్సీ అయ్యారు. వైసీపీ హయాంలో పోసాని కృష్ణ మురళి, అలీ, 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీరాజ్ తదితరులు నామినేటెడ్ పదవులు అనుభవించారు. అయితే చిత్ర పరిశ్రమ నుంచి వచ్చిన వ్యక్తులు వివాదాస్పద ముద్రను చాటుకున్నారు. అయితే కొంతమంది ఇలా వచ్చి అలా మళ్లీ సినీ పరిశ్రమలోకి వెళ్ళిపోయారు. ఇటువంటి పరిస్థితుల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్, నటిగా గుర్తింపు తెచ్చుకున్న హేమ రాజకీయాల్లోకి వస్తారని తెలుస్తోంది. ఇటీవల తన మనసులో ఉన్న మాటను కూడా ఆమె బయటపెట్టారు. డ్రగ్స్ కేసులో ఇరుక్కుని.. కామెడీ పరంగా కూడా చాలామంది మహిళ నటీమణులు రాణించారు. అందులో హేమ కూడా ఒకరు. గత కొంతకాలంగా ఆమె సినిమాల్లో పెద్దగా కనిపించడం లేదు. డ్రగ్స్ కేసులో ఇరుక్కున్నారు. జైలుకు కూడా వెళ్లారు. ఇటీవల ఆమెకు క్లీన్ చీట్ లభించింది. అయితే ఇప్పుడు ఆమె మూవీ ఆర్ట్స్ అసోసియేషన్ కు సంబంధించిన వివాదాన్ని పరిష్కరించేందుకుగాను పవన్ కళ్యాణ్ ను కలుస్తానని చెబుతున్నారు. పనిలో పనిగా తన రాజకీయ ఆసక్తి, తన అభిలాషను సైతం పవన్ కళ్యాణ్ కు వివరిస్తానంటున్నారు. త్వరలో జనసేనలో చేరుతానని కూడా హింట్ ఇస్తున్నారు. అయితే ఆమెను జనసేనలోకి తీసుకుంటారా? లేదా? అన్నది చూడాలి. నటిగా గుర్తింపు.. గోదావరి ప్రాంతాలకు చెందిన హేమ క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా సినీ పరిశ్రమలో అడుగుపెట్టి తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు. కామెడీ టైమింగ్ ఉన్న నాటిగా గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే 2014 ఎన్నికల్లోనే ఆమె రాజకీయాల్లోకి వచ్చారు. సమైక్యాంధ్ర ఉద్యమ పార్టీ నుంచి పోటీ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు చివరి ముఖ్యమంత్రిగా ఉన్న కిరణ్ కుమార్ రెడ్డి ఆ పార్టీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అప్పట్లో గోదావరి జిల్లాలో ఓ నియోజకవర్గంలో నుంచి పోటీ చేసిన హేమ నాలుగువేల వరకు ఓట్లు సొంతం చేసుకున్నారు. అయితే తర్వాత ఆమెకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి సైతం ఆఫర్లు వచ్చినట్లు తెలుస్తోంది. కానీ ఆమె మాత్రం జనసేనలో చేరుతారని ప్రచారం అన్నది సాగుతోంది. తనకు టీటీడీ బోర్డు మెంబర్ గా ఆసక్తి ఉందని ముందుగానే ప్రకటించుకున్నారట హేమ. చూడాలి ఆమె జనసేనలో చేరుతారా? లేదా? అన్నది.

## మాటలు వక్రీకరించొద్దు.. టీ నేతలకు జనసేన స్వీట్ వార్నింగ్

పల్లె పండుగ 2.0' లో భాగంగా కోనసీమ లోని రాజోలు నియోజకవర్గం లో రీసెంట్ గానే పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కోన సీమ కొబ్బరి చెట్లను చూసి తెలంగాణ జనాలు దిష్టి పెడుతున్నారు, అందుకే అవి ఎండిపోతున్నాయి అంటూ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు రేపాయి. ఎక్కడ చూసినా దీని గురించే చర్చ. పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలను అవమానించాడని , తక్షణమే ఆయన క్షమాపణలు చెప్పాలని ముందుగా %దీ=రా% పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఇక నేడు తెలంగాణ మంత్రులు ఒక్కొక్కరుగా మీడియా ముందుకొచ్చి పవన్ కళ్యాణ్ పై తీవ్రమైన విమర్శలు చేస్తూ, నీ సినిమాలను తెలంగాణ లో ఆడనివ్వం, మర్యాదగా క్షమాపణలు చెప్పు అంటూ డిమాండ్ చేశారు. సాక్ష్యాత్తు సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటి రెడ్డి వెంకటరెడ్డి కూడా పవన్ కళ్యాణ్ కి ఇలాంటి వార్నింగ్ ఇచ్చాడు. అయితే పవన్ కళ్యాణ్ దీనిపై స్పందిస్తాడా లేదా? , క్షమాపణలు చెప్తాడా లేదా అని అనుకుంటున్న సమయం లో కాసేపటి క్రితమే సోషల్ మీడియా ద్వారా జనసేన పార్టీ నుండి ఒక ప్రకటన విడుదలైంది. అందులో 'రాజోలు నియోజగవర్గం లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటనలో భాగంగా రైతులతో ముచ్చటిస్తూ మాట్లాడిన మాటలను తెలంగాణ మంత్రులు వక్రీకరిస్తూ మాట్లాడుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మంచి సఖ్యత ఉన్న ఈ సమయం లో వాస్తవ మాటలను వక్రీకరించి విబేధాలు సృష్టించకండి' అంటూ ఆ లేఖ లో చెప్పుకొచ్చాడు. పవన్ కళ్యాణ్ అభిమానులు కూడా అసలు తమ అభిమాన నాయకుడు ఏమి మాట్లాడాడో వీడియో ద్వారా తెలిపే ప్రయత్నం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ లోని కొంతమంది నాయకులను ఉద్దేశించి మాట్లాడిన మాటలను, తెలంగాణ ప్రజల గురించి మాట్లాడినట్టుగా వక్రీకరించి చూపించారని, ఇలాంటి నీచమైన రాజకీయాలు ఇకనైనా మానుకోండి అని, తెలంగాణ ప్రభుత్వం పై వ్యతిరేకత వచ్చినప్పుడల్లా జనాల దృష్టిని మరలించేందుకు ఇలాంటి చీప్ ట్రిక్స్ ప్లే చేయడం కాంగ్రెస్ పార్టీ కి వెన్నతో పెట్టిన విద్య అంటూ మండిపడుతున్నారు పవన్ ఫ్యాన్స్. మాటలను వక్రీకరించవద్దు

# ఒదిగే గుణం.. ఎదిగే నైపుణ్యం

వ్యక్తులైనా, వ్యవస్థలైనా ఉన్న స్థితి నుంచి అత్యున్నత స్థాయికి చేరుకోవడానికి 'మార్పు'ను అస్త్రంగా మలచుకోవాలి. ఆధునిక అవసరాల ప్రకారం మారడాన్ని నిత్య వ్యవహారంగా భావించినవాళ్లే ప్రపంచంతో పరుగు తీయగలరు. ఎప్పుడూ ఒకేలా ఉంటే పోటీ నుంచి పక్కకు జరిగిపోతారు. అందుకే మిమ్మల్ని మీరు మలుచుకోవాలి. ప్రస్తుత కార్పొరేట్ ప్రపంచానికి అడాప్టబిలిటీ(ఒదిగే స్వభావం) కీలకమైన జీవన నైపుణ్యం.

సారిక.. పేరొందిన కళాశాల నుంచి 9.1 సీజీపీఏతో ఇంజినీరింగ్ పూర్తి చేసింది. బహుళజాతి సంస్థ నిర్వహిస్తోన్న ప్రాంగణ ఎంపికలకు హాజరైంది. రాత పరీక్ష, టెక్నికల్ రౌండ్, బృంద చర్చలలో విజయవంతమైంది.

**చివరి హెచ్ఆర్ రౌండ్లో ఆమెకు ఊహించని ప్రశ్న ఎదురైంది. అదేంటంటే..**

'మీరు చేస్తున్న ప్రాజెక్టులో ఒక పరికరం కనిపించలేదు.. దాన్ని కొనుగోలు చేయడానికి ప్రయత్నించినా లభించలేదు. ఆ సమయంలో మీరు ఆ ప్రాజెక్టును ఎలా పూర్తి చేస్తారు?' దీనికి సారిక సమాధానం.. 'ఆ పరికరం కోసం మళ్లీ ఆర్డర్ చేస్తాను.. వచ్చే వరకూ వేచి ఉంటాను'. దీంతో ఆమె ఉద్యోగానికి ఎంపికయ్యే అవకాశాన్ని కోల్పోయింది. ఎందుకంటే.. ప్రాజెక్టులో అకస్మాత్తుగా వచ్చిన సవాలుకు ఆ సమయంలో ఆమె పరిష్కారం చూపలేకపోయింది. ప్రత్యామ్నాయ ప్రణాళిక, మార్పులకు సర్దుబాటు చేసుకోలేకపోయింది. ఆమెలో అడాప్టబిలిటీ నైపుణ్యం లోపించింది.

**సంస్థలు ఆశిస్తాయివీ..**

కార్పొరేట్ ప్రపంచ పని వాతావరణంలో అనేక సవాళ్లు ఎదురవుతుంటాయి. వాటిని సమయస్ఫూర్తితో అధిగమించ గలిగే సామర్థ్యం ఉన్నవారినే సంస్థలు కోరుకుంటాయి. ఎంపికలో సాంకేతిక నైపుణ్యాల కంటే అడాప్టబిలిటీ వంటి సాఫ్ట్‌స్కిల్స్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయి. సాంకేతిక మార్పులు, ప్రపంచవ్యాప్త బృందాలను సమన్వయం చేసుకోవడం, ఇంటి నుంచే పని, నిత్యం మారుతోన్న వ్యాపార అవసరాల కారణంగా.. 'నేను ఈ పద్ధతిలోనే పనిచేయగలుగుతాను' అంటే అవకాశాలు కోల్పోతారు. 'ఎలా పని చేయాలో చెప్పండి, నేర్చుకుంటాను' అనే ఆలోచనా విధానం(ఫ్లెక్సిబుల్ మైండ్ సెట్) ఉన్న వారినే సంస్థలు ఎంచుకుంటున్నాయి. కృత్రిమ మేధ, ఆటోమేషన్ కారణంగా ఉద్యోగానికీ, ఎదుగుదలకూ అవసరమైన నైపుణ్యంగా 'అడాప్టబిలిటీ' అవతరించింది.

**అడాప్టబిలిటీ ఎలా..**

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా, నూతన పద్ధతులు, సాంకేతికతను అందిపుచ్చుకోవాలి. వేగవంతమైన పని విధానానికి త్వరితగతిన అలవాటు పడాలి. ఆలోచనా సరళినీ, వ్యవహార విధానాన్నీ పని వాతావరణానికి అనుగుణంగా మార్చుకోగలిగే నేర్పరితనం కలిగి ఉండాలి. మార్పులకు అనుగుణంగా ఒదిగిపోవడం లేదా ఆ వాతావరణంలో ఇమిడిపోవడం పుట్టుకతో రాదు. అలా అని నేర్చుకోలేనంత కష్టమైందీ కాదు.

**వీటితో సాధ్యం..**

స్వీయ అవగాహన: ఇది అడాప్టబిలిటీకి పునాది లాంటిది. ఎలాంటి పరిస్థితులు, సందర్భంలోనైనా.. భావోద్వేగాలు, ఆలోచనలు, వ్యవహార శైలిని క్రమ పద్ధతిలో ఉంచుకోవాలి. ఒత్తిడిలో ఉన్నా, ఊహించని



పరిణామాలు ఎదురైనా వాటినీ అవకాశాలుగా మలుచుకుని, సంస్థలకు మేలు చేసే నిర్ణయాలు తీసుకోవాలి. కంఫర్ట్ జోన్ నుంచి బయటకు: ఎప్పుడూ కొత్త ఆలోచనలూ, కొత్త విధానాలూ, సరికొత్త అనుభవాలను స్వీకరించేందుకు సిద్ధంగా ఉండాలి. అవి సానుకూలమైనవైనా, ప్రతికూలమైనవైనా.. అకస్మాత్తుగా జరిగిన ఏ మార్పునైనా స్వీకరించాలి. అది మీ కెరియర్ ఉన్నతికి ఉపయోగపడేలా చేసుకోగలగాలి. కంఫర్ట్ జోన్ కెరియర్‌ను అక్కడే ముగించేస్తుంది. సవాళ్లను స్వీకరించేందుకు సిద్ధపడితేనే ముందుకెళ్తారు.

నేర్చుకోవాలనే తపన: కొత్త విషయాలు నేర్చుకోవడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉండాలి. ప్రశ్నలు అడగడానికీ సందేహించకూడదు. వీటితోనే జ్ఞానం పెరుగుతుంది. నిత్య విద్యార్థిలా అభ్యాసం చేస్తూ, కొత్త పద్ధతిలో ప్రభావవంతంగా పని చేయగలగాలి. ఆశావహ దృక్పథం: ఎప్పుడూ సానుకూలంగా ఉండాలి. ఉన్నతమైన కలలు కనాలి. వాటిని సాకారం చేసుకునేందుకు కష్టపడాలి. ఈ గుణం మిమ్మల్ని మీ పని వాతావరణంలో ఎదురయ్యే సవాళ్లు, మార్పులను సానుకూల దృక్పథంతో స్వీకరించగలిగే అవకాశాన్ని కలిగిస్తుంది. తద్వారా పరిస్థితులకు అనుగుణంగా ఒదిగిపోవడానికి ఉపయోగపడుతుంది. 'ఎందుకు' అని కాకుండా..'ఎలా' అనే దానిపై ఫోకస్ పెట్టాలి.

అభిప్రాయాలూ స్వీకరించాలి: ఇతరుల ఆలోచనలు, అభిప్రాయాలు తెలుసుకోవడం, వాటిని స్వీకరించడమూ అడాప్టివ్ నైపుణ్యంగానే పరిగణించాలి. ఇది ఎదుటివారికి మీపై నమ్మకాన్ని ఇవ్వడంతో పాటూ, మీ బృందం పని తీరునూ మెరుగుపరుస్తుంది. సమస్యలూ పరిష్కారమవుతాయి, మీపై గౌరవమూ పెరుగుతుంది. సాంకేతిక నైపుణ్యాలతో కొన్నాళ్లూ లేదా కొన్నేళ్లే ప్రయాణం చేయగలం. ఎందుకంటే ఇవి ఎప్పటికప్పుడు మారిపోతుంటాయి. కానీ అడాప్టబిలిటీ నైపుణ్యాలు ఎప్పటికీ మిమ్మల్ని వదిలిపోవు. జీవితాంతం వీటితో ఉపయోగమే. వ్యక్తిగత జీవితంలోనూ ఈ నైపుణ్యాలెంతో మేలు చేస్తాయి.

**అపార్థం చేసుకోవద్దు..**

చాలా మంది అడాప్టబిలిటీని చేతగానితనం అని అపార్థం చేసుకుంటారు. పరిస్థితులకు అనుగుణంగా సర్దుకుపోవడం అంటే.. గుడ్డి ఎద్దు వచ్చి చేలో పడ్డట్టు తలాడించడం అని కాదు. 'ఎప్పుడు తగ్గాలి.. ఎప్పుడు మీ అభిప్రాయంపై స్థిరంగా ఉండాలి' అనేది కచ్చితంగా తెలుసుకోవడం కూడా అడాప్టబిలిటీలో భాగమే. వెన్నెముకలా వ్యవహరించాలి. అది ఫ్లెక్సిబుల్‌గా ఉంటూనే మిమ్మల్ని నిటారుగా నిలబెడుతుంది. ఈ గుణాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి. నాస్కామ్ ఫ్యూచర్ స్కిల్ రిపోర్టు ప్రకారం.. మన దేశంలో 2026 నాటికి 90 శాతం ఉద్యోగాలకు అడాప్టబిలిటీతో పాటు కొత్త విషయాలను ఎప్పటికప్పుడు నేర్చుకునే సామర్థ్యం అత్యవసరంగా మారుతుంది.

లింక్డ్ఇన్ గ్లోబల్ ట్యాలెంట్ ట్రెండ్స్ 2024-25.. రిక్రూటర్లు అడాప్టబిలిటీ, సాఫ్ట్‌స్కిల్‌కు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారని పేర్కొంది.

మెకిన్స్ సర్వే.. అడాప్టబిలిటీ నైపుణ్యం ఉన్న వారు ఇతరుల కంటే నాలుగు రెట్లు ఎక్కువగా విజయవంతం కావడానికి, ఉన్నతి సాధించడానికి అవకాశం ఉందని తేల్చింది.

ఇటీవలి ప్రాంగణ ఎంపికల్లో సైతం పెద్ద సంస్థలన్నీ.. కోడింగ్ నైపుణ్యాలతో పాటూ నేర్చుకోవాలనే తపన ఉన్న వారికి ఎక్కువగా అవకాశాలిస్తున్నట్లు పలు సర్వేలు స్పష్టం చేస్తున్నాయి.

**విద్యార్థులూ.. ఇలా చేయండి**

కొత్త టూల్ లేదా టెక్నాలజీల(క్లౌడ్, పైతాన్, పవర్ బీఐ, జనరేటివ్ ఏఐ బేసిక్స్ వంటివి)పై దృష్టి పెట్టండి.. కొత్త విషయాలను నేర్చుకోడానికి ప్రయత్నించండి.

బృంద ప్రాజెక్టుల్లో వివిధ విధులను ప్రయత్నం చేయండి.. ఇది మీ బృందాలతో పనిచేసే నైపుణ్యంతో పాటు అడాప్టబిలిటీని మెరుగుపరుస్తుంది.

పనులు నిర్దేశిత కాల పరిమితిలో పూర్తి చేయడాన్ని అలవాటు చేసుకోండి. అలాగే మీ సీవీలో అడాప్టబిలిటీ నైపుణ్యాన్ని ప్రతిబింబించే ఉదాహరణలను ప్రస్తావించండి.

ఇంటర్వ్యూల్లో.. 'నేను నేర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నా'.. 'సవాళ్లను స్వీకరించడమూ ఇష్టమే.. ఎందుకంటే అవి నా వ్యక్తిగత ఎదుగుదలకు సహకరిస్తాయి'. 'ఇతరుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని పాటిస్తా' వంటి సమాధానాలు ఇవ్వాలి.

ఉద్యోగాలు రావడానికి..మార్కులు, సబ్జెక్టు పరిజ్ఞానం సరిపోవు. మీ 'మైండ్ సెట్' ఎంతో ముఖ్యం. అది ఎంత అనుకూలంగా ఉంటే అంత ఉన్నతి మీ జీవితంలో చూడటానికి అవకాశం ఏర్పడుతుంది.

# చలి నొప్పులు

చలికాలం కొందరికి హాయిగానే ఉంటుంది. కొందరికి మాత్రం నొప్పులతో వేధిస్తుంది. అవును. చలికాలంలో కండరాలు, ఎముకల నొప్పులు తీవ్రమవుతుంటాయి. భుజాలు బిగుసుకుపోవటం, మోకాళ్లలో స్వల్పంగా ఇబ్బంది కలగటంతో మొదలై.. క్రమంగా నొప్పులు ఎక్కువవుతూ వస్తుంటాయి. దీంతో మెట్లు ఎక్కటం, ముందుకు వంగటం, కాఫీ చేత్తో పట్టుకోవటం వంటి మామూలు పనులూ పెద్దవిగా తోస్తుంటాయి. ఇంతకీ చలికాలంలో నొప్పులు ఎందుకు తీవ్రమవుతాయి?



**కారణాలు ఇవీ..**

కండరాలు బిగుసుకోవటం: వాతావరణంలో ఉష్ణోగ్రత పడిపోయినప్పుడు కండరాలు, స్నాయువులు బిగుతుగా అవుతాయి. దీంతో అవి సాగే గుణం తగ్గి నొప్పులు పెరుగుతాయి. ముఖ్యంగా మెడ, నడుం, మోకాళ్లు, భుజాల నొప్పులు ఎక్కువవుతాయి.

రక్త ప్రసరణ తగ్గటం: చలి మూలంగా రక్తనాళాలు సంకోచిస్తాయి. ఫలితంగా కండరాలు, ఎముకలకు రక్తం అందటం తగ్గుతుంది. అంటే మరింత నొప్పి పుట్టటానికి బీజం పడినట్టే. కీళ్లు, కండరాలు కోలుకోవటమూ మందగిస్తుంది.

విటమిన్ డి పడిపోవటం: శీతకాలంలో ఎండ కాయటం తగ్గుతుంది. ఒంటికి తగినంత ఎండ తగలకపోతే విటమిన్ డి మోతాదులూ పడిపోతాయి. ఇది కీళు ,, నడుం నొప్పులతో పాటు నిస్సత్తువ ఎక్కువ కావటానికీ దారితీస్తుంది.

పాత గాయాలు ఉద్ధృతం: పాత గాయాలతో చర్మం మీద ఏర్పడ్డ మచ్చలు చలి మూలంగా మరింత నొప్పి కలిగేలా చేస్తాయి.

కీళ్లవాపు తీవ్రం: వయసు మీద పడటం వల్ల కీళ్లు అరుగుతుంటాయి. దీంతో కీళ్లు బిగుసుకోవటం, వాపు, నొప్పి కలుగుతుంది. ఇవి చలికాలంలో మరింత ఎక్కువవుతాయి.

కదలకుండా ఉండటం: బయట చలిగా ఉండటం వల్ల చాలామంది ఇంట్లోనే ఉండిపోవటానికి ఇష్టపడుతుంటారు. ఇలా కదలికలు తగ్గటం వల్ల కండరాలు బలహీనపడతాయి, బిగుసుకుంటాయి. ఇవి నొప్పులు తీవ్రమయ్యేలా చేస్తాయి.

ఎలా తగ్గించుకోవాలి?

దుప్పటి కప్పుకోవటం, నొప్పి ఉన్నచోట వేడి కాపు పెట్టటం, గోరువెచ్చటి నీటితో స్నానం చేయటం ద్వారా కండరాల బిగువు సడలేలా చూసుకోవచ్చు.

ఉదయం, సాయంత్రం వేళల్లో కాసేపు శరీరాన్ని నెమ్మదిగా సాగదీసే వ్యాయామాలు చేయాలి. ముఖ్యంగా మెడ, వీపు, తొడలు, పిక్కలు సాగదీయటం మీద దృష్టి పెట్టాలి.

ఆరు బయట ఎండ కాస్తున్నప్పుడు నడవటం, ఇంట్లో సైకిల్ తొక్కటం మంచిది. తేలికైన యోగాసనాలూ మేలే. ఇవి రక్త ప్రసరణ పుంజుకోవటానికి, బిగువు తగ్గటానికి తోడ్పడతాయి.

చలికాలంలో తగినంత నీరు తాగకపోవటం వల్ల ఒంట్లో నీటిశాతం తగ్గుతుంది. ఇది నొప్పులు తీవ్రమయ్యేలా చేస్తుంది. కాబట్టి రోజుకు 6-8 గ్లాసుల నీరు తాగాలి.

నొప్పిని తగ్గించే పూత మందులు రాసుకోవటం, గోరువెచ్చటి నూనెతో మర్దన చేసుకోవటం ఉపయోగపడతాయి. అవసరమైతే డాక్టర్ సలహా మేరకు పారాసిటమాల్ వంటి నొప్పి మందులు వేసుకోవాలి.

చేతులకు గ్లౌజులు, మోకాళ్లకు క్యాప్స్, ఉన్ని సాక్స్ ధరించటం ద్వారా కీళ్లు మరింత దెబ్బతినకుండా చూసుకోవచ్చు.

**డాక్టర్ వద్దకు ఎప్పుడు?**

నొప్పి విడవకుండా వేధిస్తున్నా, కీళ్లలో వాపు లేదా ఎరుపు తలెత్తినా, నడవటం లేదా పడుకోవటానికి నొప్పి ఇబ్బంది కలిగిస్తున్నా, చేతులు లేదా కాళ్లలో పొడుస్తున్నట్టు గానీ మొద్దుబారినట్టుగానీ అనిపిస్తున్నా వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి.

# షర్టు విప్పి మరీ బ్లాస్ట్ చేస్తున్న సాక్షి మాలిక్!

బాలీవుడ్ నటి సాక్షి మాలిక్ తన ఇన్స్టా ఫోటోలతో కుర్రకారుకి పిచ్చెక్కిస్తోంది. ఈ హీరోయిన్ తన ఎద అందాలతో చూసే నెటిజన్స్ కి చెమటలు పట్టించేసింది అని చెప్పవచ్చు. తాజాగా సాక్షి మాలిక్ తన ఇంస్టాగ్రామ్ ఖాతాలో కొన్ని హాట్ ఫొటోస్ ని షేర్ చేసింది. సాక్షి మాలిక్ బ్లాక్ అండ్ వైట్ ఫోటోలను షేర్ చేయగా అందులో ఆమె ఎద అందాలు, నడుము అందాలు అన్నింటికంటే ఎక్కువగా హైలైట్ అవుతున్నాయి. పైన షర్ట్ వేసుకున్నప్పటికీ అది విప్పేసి మరీ అందాలతో బ్లాస్ట్ చేస్తోంది. ఈ ఫోటోలు కాస్త సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో ఇవి చూసిన నెటిజన్స్ , ఫాలోవర్స్ ఫైర్ ఎమోజీ లతో కామెంట్ బాక్స్ నింపేస్తున్నారు. ఈ హీరోయిన్ సినిమాలు, పర్సనల్ లైఫ్ విషయానికి వస్తే.. పలు బ్రాండ్స్ ని ప్రమోట్ చేస్తూ మోడల్ గా ఇండస్ట్రీలో రాణించిన సాక్షి మాలిక్ ఆ తర్వాత మోడలింగ్ రంగంలో రాణించి 2018లో బాలీవుడ్ లోని సోనూ కే టిటు కి స్వీటీ అనే సినిమాలో బోమ్ డిగ్గీ డిగ్గీ అనే పాటతో ఫేమస్ అయింది. ఆ తర్వాత డ్రై డే మూవీ లో కూడా నటించింది. అలాగే ఈ హీరోయిన్ నాచురల్ స్టార్ నాని, నివేదా థామస్, సుధీర్ బాబు, అదితి రావు హైదరీల కాంబినేషన్లో వచ్చిన వి సినిమా విడుదలైన సమయంలో ఓ పెద్ద వివాదం సృష్టించింది. అదేంటంటే.. వి సినిమాలో తన అనుమతి లేకుండానే తన ఫోటోని ఉపయోగించినందుకు సాక్షి మాలిక్ ఏకంగా కోర్టుకెక్కింది. దాంతో వి సినిమాలో సాక్షి మాలిక్ అనుమతి లేకుండా ఆమె ఫోటోని ఎలా వాడుకుంటారని కోర్టు కూడా ఆ సన్నివేశాన్ని తొలగించాలని తీర్పు ఇచ్చింది. అలా ఈ వివాదం వల్ల సాక్షి మాలిక్ సౌత్ లో కూడా ఫేమస్ అయింది. అలా పలు





సినిమాలు,మ్యూజిక్ ఆల్బమ్స్ చేస్తూ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ గా సినీ ఇండస్ట్రీలో రాణిస్తోంది. అలాంటి సాక్షి మాలిక్ కేవలం సినిమాల్లోనే కాదు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉంటూ ఎప్పటికప్పుడు తన హాట్ ఫోటోలతో కుర్ర కారుని తనవైపుకి తిప్పుకుంటుంది. ఇకపోతే అందంతో ఎప్పటికప్పుడు ప్రేక్షకులను ఆకట్టుకునే సాక్షి మాలిక్.. ఎందుకు మళ్ళీ సినిమాలలో చేయడం లేదు అనే విషయం మాత్రం తెలియలేదు అని చెప్పాలి. అభిమానులు ఈమె మళ్లీ నటించాలని కోరుకుంటున్నా.. సాక్షి మాలిక్ మాత్రం నటనకు దూరంగానే ఉంది. మరి ఈమెకు అవకాశాలు రావడం లేదా? లేక వచ్చినా సద్వినియోగం చేసుకోవడం లేదా? అనే కామెంట్స్ వ్యక్తమవుతున్నాయి.



# రాజా సాబ్’ రన్ టైమ్.. ఇది కొంచెం రిస్క్ అనిపించట్లేదా?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సినిమా అంటేనే భారీతనానికి కేరాఫ్ అడ్రస్. ప్రస్తుతం మారుతి దర్శకత్వంలో వస్తున్న ‘రాజా సాబ్’ సినిమాపై అంచనాలు గట్టిగానే ఉన్నాయి. హార్రర్ కామెడీ జానర్ లో ప్రభాస్ ను చూడబోతున్నామనే ఆసక్తి ఫ్యాన్స్ లో ఉంది. అయితే సినిమా రిలీజ్ కు ఇంకా నెల రోజులకు పైగా సమయం ఉండగానే, ఇప్పుడు దీని రన్ టైమ్ గురించి ఒక ఆసక్తికరమైన వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఆ నెంబర్ చూసి కొందరు ఆశ్చర్యపోతుంటే, మరికొందరు ఆందోళన చెందుతున్నారు.

సాధారణంగా హార్రర్ కామెడీ సినిమాలు ఎంత క్రిస్ప్ గా ఉంటే అంత మంచిది. రెండు నుంచి రెండున్నర గంటల లోపు ఉంటేనే ఆ కిక్ ఉంటుంది. కానీ ఇప్పుడు వినిపిస్తున్న టాక్ ప్రకారం ‘రాజా సాబ్’ రన్ టైమ్ ఏకంగా 3 గంటల 15 నిమిషాలు ఉంటుందని బజ్ నడుస్తోంది. ఒక ఎంటర్టైన్మెంట్ సినిమాకు ఇంత నిడివి అవసరమా అనే చర్చ మొదలైంది. ఇది నిజంగానే కొంచెం రిస్క్ అనిపించట్లేదా అని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గతంలో ‘అర్జున్ రెడ్డి’, ‘ఆర్ఆర్ఆర్’, రీసెంట్ గా ‘యానిమల్’ వంటి సినిమాలు మూడు గంటలకు పైగా ఉన్నా ఆడియెన్స్ ఆదరించారు. కానీ అవన్నీ ఎమోషనల్ ఉన్న డ్రామాలు లేదా భారీ యాక్షన్ సినిమాలు. కామెడీ ప్లస్ హారర్ జానర్ లో మూడుంబావు గంటల పాటు ప్రేక్షకుడిని కుర్చీలో కూర్చోబెట్టడం అంటే కత్తి మీద సాము లాంటిదే.

ఎక్కడ ఏ మాత్రం ల్యాగ్ వచ్చినా ఫలితం తారుమారయ్యే ప్రమాదం ఉంది. దర్శకుడు మారుతి ఈ ఛాలెంజ్ ను ఎలా స్వీకరిస్తారో చూడాలి. అయితే ఈ నిడివి వెనుక మరో కారణం కూడా ఉండొచ్చు. ఇందులో ప్రభాస్ వింటేజ్ లుక్స్, ఫ్యాన్స్ కోరుకునే అంశాలు ఎక్కువగా ఉండటం వల్ల లెంగ్త్ పెరిగి ఉండవచ్చు. లేదా సినిమాలో వచ్చే ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్స్, పాటలు రన్ టైమ్ ను పెంచి ఉండొచ్చు. కథ డిమాండ్ మేరకే ఇంత సమయం తీసుకున్నారని, ఎడిటింగ్ టేబుల్ దగ్గర ఇంకా మార్పులు జరిగే అవకాశం ఉందని ఇన్ సైడ్ టాక్.

మరోవైపు అమెరికాలో ఈ సినిమా బుకింగ్స్ అప్పుడే మొదలయ్యాయి. సాధారణంగా రన్ టైమ్ ఎక్కువ ఉంటే రోజుకు పడే షోల సంఖ్య తగ్గుతుంది. ఇది ఓపెనింగ్స్ మీద ప్రభావం చూపిస్తుంది. అయినప్పటికీ డిస్ట్రిబ్యూటర్లు ఇంత ముందుగానే బుకింగ్స్ ఓపెన్ చేశారంటే, సినిమా అవుట్ పుట్ మీద వారికి గట్టి నమ్మకమే ఉండి ఉంటుంది.

ప్రస్తుతానికి ఇది కేవలం అనుకుంటున్న రన్ టైమ్ మాత్రమే. సెన్సార్ పూర్తి అయ్యేసరికి ఫైనల్ కట్ లో చాలా మార్పులు ఉండొచ్చు. మూడు గంటల సినిమానా లేక ట్రిమ్ చేస్తారా అనేది తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే. ఏది ఏమైనా ‘రాజా సాబ్’ నిడివి విషయం మాత్రం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.